LGTV
RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,189 | పేజీలు -12 | మంగళవారం - 04 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-




## వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు..

- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఛార్జ్‌షీట్ రాశాడు
- ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం.. ఆ తర్వాత నట్టేట ముంచటం కాంగ్రెస్‌కు ఆనవాయితీగా మారింది
- జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ యువతను నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం
- ఎన్నికల ముందు డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ నేతలు బిల్డప్ ఇచ్చారు



# మాట తప్పారు ..ప్రాణ నష్టం తప్పదు..
# భవిష్యవాణిలో హెచ్చరిక

- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, అగ్ని ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- నన్ను కంట తడి పెట్టిస్తున్నారు. నన్ను గోరంతా కూడా సంతోష పరచలేదు
- నా విగ్రహ ప్రతిష్ట చేస్తే కోరింది బంగారం అవుతుంది

సికింద్రాబాద్: మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో కీలక ఘట్టమైన రంగం కార్యక్రమంలో భాగంగా భవిష్యవాణిలో స్వర్ణలత కీలక వ్యాఖ్యలు చేశారు. వర్షాలకు ప్రజలు కొట్టుకుపోతారు.. అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరించారు. ప్రజల తీరుపై అమ్మవారు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. నా పాదాల కింద నలిపేస్తా అంటూ వ్యాఖ్యలు మిగతా 2 లో




## 'జంగిల్ రాజ్'ను అంతం చేసి నాగరిక సమాజం నిర్మిస్తున్నాం హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్లంప్‌కు మేం కారణం కాదు

- హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మందగమనానికి హైడ్రా కారణం కాదన్న రంగనాథ్
- నగరంలో మూడు మూడున్నర లక్షల ఫ్లాట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయని వెల్లడి
- గతంలో ఇక్కడ జంగిల్ రాజ్ నడిచిందని, దాన్ని మారుస్తున్నామని వ్యాఖ్య

హైదరాబాద్: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న మందగమనానికి, ఆక్రమణలపై తాము తీసుకుంటున్న కఠిన చర్యలకు సంబంధం లేదని హైడ్రా కమిషనర్, ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. మార్కెట్‌లో నెలకొన్న వ్యవస్థాగత లోపాలు, భారీగా పేరుకుపోయిన అమ్ముడుపోని




## ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు.. ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనం

- ఏపీలో ఇంటింటికీ టీడీపీ
- 7 రోజుల్లో 17.61 లక్షల కుటుంబాలను కలిసిన కూటమి శ్రేణులు
- ఆదివారం సెలవు రోజైనా 3 లక్షలకు పైగా గృహాలను సందర్శించిన నేతలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ -- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## గ్రాడ్యుయేట్, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలపై కాంగ్రెస్ కసరత్తు

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

- నవంబర్‌లో 3 గవర్నర్ కోటా, మార్చిలో రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నికలు
- గ్రాడ్యుయేట్ స్థానాలపై పలువురు కాంగ్రెస్ నేతల ఆసక్తి
- నల్లగొండ రేసులో గుత్తా అమిత్‌రెడ్డి... హైదరాబాద్ నుంచి సామా రామ్మోహన్‌రెడ్డి
- పోటీలో దొమ్మాటి సాంబయ్య, లోకేశ్ యాదవ్, చనగాని దయాకర్




హైదరాబాద్: శాసనమండలి సభ్యుల (ఎమ్మెల్సీ) ఎంపికపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. నవంబర్‌లో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా స్థానాలు, వచ్చే ఏడాది మార్చిలో జరిగే రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయా స్థానాల్లో అభ్యర్థిత్వాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రాథమికంగా చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలకు రెండేళ్ల కంటే తక్కువ సమయం ఉండగా వచ్చే మార్చిలో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ఆయా స్థానాల అభ్యర్థిత్వాలపై వ్యూహాత్మకంగా వ్యవహరించే మిగతా 2 లో

## బీహార్ ఉపఎన్నికల్లో సంచలనం..




బీజేపీకి బలమైన బాంకిపూర్ లో ప్రశాంత్ కిశోర్ లీడ్
తొలి రెండు రౌండ్లలో ఆధిక్యంలోకి దూసుకెళ్లిన ప్రశాంత్ కిశోర్




## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు టార్గెట్స్ ప్రకారం పూర్తి కావాలి: మంత్రి నారాయణ

- ఐకానిక్ భవానాల నిర్మాణ పనులు పురోగతిపై నారాయణ సమీక్షా సమావేశం
- నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయో అధికారుల నుంచి తెలుసుకున్న నారాయణ
- వర్షాల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్న మంత్రి

## ఎగువ నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ

- గోదావరిలో తగ్గిన ప్రవాహం

- రోజుకు 12 టీఎంసీలకు పైగా శ్రీశైలంలో పెరుగుతున్న నిల్వ
- జూరాల వద్ద 1.56 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా దిగువకు 1.52 లక్షల క్యూసెక్కులు విడుదల
- శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం



హైదరాబాద్, బ్రహ్మగిరి(అమ్రాబాద్), న్యూస్‌టుడే: శ్రీశైలానికి కృష్ణా ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్‌ల నుంచి కృష్ణమ్మ తరలివస్తూనే ఉంది. రోజుకు 12 టీఎంసీలకు మిగతా 2 లో

## కేరళలో భారీ వర్షాలు.. 9 జిల్లాల్లో స్కూళ్లకు సెలవు, రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్




కేరళను ముంచెత్తిన భారీ వర్షాలు
రాష్ట్రంలోని 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
లోతట్టు ప్రాంతాలు జలమయం
ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

## గల్ఫ్ ఉద్రిక్తతలు తగ్గడంతో పసిడి ధరలు పెరిగే అవకాశం

గత వారం 10 గ్రాముల బంగారంపై రూ.710 మేర తగ్గిన ధర
హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,44,210




తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో స్థిరంగా కొనసాగుతున్న రేట్లు




## ఒప్పందానికి అమెరికా కట్టుబడాలి ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలన్న ఇరాన్ అధ్యక్షుడు
శాంతి ఒప్పందానికి కట్టుబడేలా చేయాలని సూచన
ఇదే తమ విదేశాంగ విధానంలో కీలకం అంటున్న ఇరాన్
శత్రువుల ముప్పును తీవ్రంగానే పరిగణిస్తామన్న రక్షణ మంత్రి

## రాష్ట్రంలో అరాచక పాలన పరాకాష్టకు చేరింది

- ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?
- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారని ఆగ్రహం
- సీదిరి అప్పలరాజు, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించారని ధ్వజం



అమరావతి: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



### కావేరి వివాదం: కర్ణాటక ప్రయోజనాలే

## ముఖ్యమన్న డీకే శివకుమార్

కర్ణాటక :కావేరి జలాల పంపిణీ వివాదంపై ఎలాంటి బంద్‌లకు పిలుపునివ్వొద్దని రాజకీయ పార్టీలు, కన్నడ సంఘాలకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం కావేరి జలాల యాజమాన్య ప్రాధికార సంస్థ (సీడబ్ల్యూఎంఏ), కావేరి జలాల నియంత్రణ కమిటీ (సీడబ్ల్యూఆర్‌సీ) ఆదేశాలపై చర్చించేందుకు నిర్వహించిన అఖిలపక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తమిళనాడుకు 3,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని సీడబ్ల్యూఎంఏ, సీడబ్ల్యూఆర్‌సీ ఆదేశించినప్పటికీ, చట్టపరిధిలోనే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతామని శివకుమార్ తెలిపారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతంలో కేవలం 35 శాతం మాత్రమే నమోదైందని, రాష్ట్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటోందని వివరించారు. ప్రస్తుతానికి తాగునీటి అవసరాలకే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, సాగునీటికి కాకుండా కేవలం తాగునీటి చెరువులను నింపేందుకే కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని చెప్పారు. గత ఏడాది జులైలో సుమారు 31 టీఎంసీల నీటిని విడుదల చేయగా, ఈసారి జలాశయాల్లోకి నీటి ప్రవాహం లేకపోవడంతో కేవలం 3.6 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేశామని సీఎం తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో పరిస్థితి కొద్దిగా మెరుగుపడిందన్నారు. కావేరి అంశంపై ప్రభుత్వ వైఖరికి అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని, ఈ ఐక్యతను కొనసాగించాలని కోరారు. ఈ సమస్యపై ప్రధాని నరేంద్ర మోదీని కలిసేందుకు అఖిలపక్ష బృందంతో అపాయింట్‌మెంట్ కోరామని, ప్రధాని సానుకూలంగా స్పందించారని శివకుమార్ వెల్లడించారు. కావేరి వివాదానికి మేకెదాటు ప్రాజెక్టే శాశ్వత పరిష్కారమని ఆయన పునరుద్ఘాటించారు.

## ఒప్పందానికి అమెరికా కట్టుబడాలి

ఢిల్లీ: ఇరాన్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందానికి అమెరికా కట్టుబడేలా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందం విషయంలో తమ దేశ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యుల మధ్య పూర్తి ఏకాభిప్రాయం ఉందని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. భవిష్యత్తులో ఇరాన్ విదేశీ సంబంధాలకు ఈ ఒప్పందమే కేంద్ర బిందువుగా ఉంటుందని పెజెష్కియాన్ అభిప్రాయపడ్డారు. "శత్రువులు తాము సంతకం చేసిన ఒప్పందాలకు కట్టుబడి ఉండేలా మనం ఒత్తిడి చేయాలి. ఈ ఒప్పందం వల్ల మన దేశంతో పాటు ఈ ప్రాంతంలోని మిత్రదేశాల భద్రత మరింత మెరుగుపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో, శత్రువుల నుంచి ఎదురయ్యే ప్రతి ముప్పును తాము తీవ్రంగా పరిగణిస్తామని, వాటిని కేవలం మానసిక యుద్ధంగా భావించి కొట్టిపారేయబోమని ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రి సయ్యద్ మజీద్ ఎబ్న్ అల్-రజా అన్నారు. ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి, నిరోధక శక్తిని బలోపేతం చేసుకోవడానికి ఈ సన్నద్ధత దోహదపడుతుందని ఆయన వివరించారు. జూన్ 18న ఇరాన్, అమెరికా మధ్య ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 60 రోజుల్లోగా తుది ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. అయితే, ఇటీవల ఇరు దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతల కారణంగా ఈ చర్చల ప్రక్రియ ప్రభావితమైంది. గతంలో హర్మూజ్ జలసంధిలో నౌకలపై దాడులు జరిగిన నేపథ్యంలో, అమెరికా ఇరాన్ లక్ష్యాలపై దాడులు చేయగా, ఇరాన్ సైతం ప్రతిగా ఆ ప్రాంతంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.

### భారత ఐటీ రంగానికి కొత్త హెచ్చరిక..

## హెచ్‌సీఎల్ టెక్‌తో ఒప్పందంలో గూగుల్ కోత

ఢిల్లీ: ఏఐ ప్రభావం ఐటీ రంగంపై మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు భారీ మానవ వనరులపై ఆధారపడిన ప్రాజెక్టులు ఇప్పుడు ఆటోమేషన్, కృత్రిమ మేధతో కొత్త రూపం దాలుస్తున్నాయి. ఈ మార్పులో భాగంగా గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. దశాబ్దకాలంగా హెచ్‌సీఎల్‌టెక్‌తో కొనసాగుతున్న ఒప్పందాన్ని కుదిస్తూ కొత్త సంకేతాలు ఇచ్చింది. అయితే ఉద్యోగుల తొలగింపుల కంటే పనుల పునర్విభజనకే కంపెనీ ప్రాధాన్యం ఇవ్వడం గమనార్హం. అయితే భారత ఐటీ రంగానికి ఈ పరిణామాన్ని కొత్త హెచ్చరికగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. గూగుల్ తన అప్లికేషన్ డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్ సేవల్లో భాగంగా హెచ్‌సీఎల్‌టెక్‌కు అప్పగించిన అవుట్‌సోర్సింగ్ ఒప్పందాన్ని ఏడాదికి ఐదు కోట్ల డాలర్ల మేర తగ్గించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఈ ఒప్పందం విలువ గతంలో ఏటా సుమారు 20 కోట్ల డాలర్లుగా ఉండేది. ఇప్పుడు దాని పరిధిని కుదించడంతో హెచ్‌సీఎల్‌టెక్‌కు వచ్చే వార్షిక ఆదాయంలో 5 కోట్ల డాలర్ల తగ్గుదల ఉండొచ్చని అంచనా. ఇది కంపెనీ మొత్తం వార్షిక ఆదాయంలో సుమారు 0.3 శాతం మాత్రమే. ఈ నిర్ణయం వల్ల భారీ స్థాయిలో ఉద్యోగాల కోత ఉండదని సమాచారం. గూగుల్ ప్రాజెక్టుపై పనిచేస్తున్న దాదాపు వెయ్యి మంది హెచ్‌సీఎల్‌టెక్ ఉద్యోగులను ఇతర ప్రాజెక్టులకు మార్చనున్నట్లు తెలుస్తోంది. ఏఐ, క్లౌడ్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు సంబంధించిన కొత్త పనుల్లో వీరిని వినియోగించే అవకాశం ఉంది. నైపుణ్యం కలిగిన సిబ్బందిని కొనసాగించే అవకాశాలకు అనుగుణంగా ప్రాజెక్టులు మార్చడం ఐటీ రంగంలో పెరుగుతున్న ధోరణిగా నిపుణులు చెబుతున్నారు.

### అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు

## టార్గెట్స్ ప్రకారం పూర్తి కావాలి: మంత్రి నారాయణ

అమరావతి: రాజధాని అమరావతి పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో కలిసి పనుల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఏడీసీఎల్ ఎండీ అభిషేక్ కుమార్, ఇంజనీర్ ఇన్ చీఫ్ గోపాలరెడ్డితో పాటు పలువురు చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. అమరావతి ల్యాండ్‌మార్క్‌లుగా నిలవనున్న అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం టవర్ల నిర్మాణ పనులు ఏయే దశల్లో ఉన్నాయనే వివరాలను నారాయణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాల దృష్ట్యా నిర్మాణాలు నిలిచిపోకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ పనులను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు (టార్గెట్స్) ప్రకారమే రాజధాని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులకు మంత్రి నారాయణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఎగువ నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ

హైదరాబాద్, బ్రహ్మగిరి(అమ్రాబాద్), మ్యాన్‌కైండ్: శ్రీశైలానికి కృష్ణా ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ నుంచి కృష్ణమ్మ తరలివస్తున్నది. రోజుకు 12 టీఎంసీలకు పైగానే జలాశయంలోకి నిల్వ పెరుగుతోంది. ఆలమట్టికి 1.03 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 1.11 లక్షల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపూర్‌కు 1.11 లక్షల క్యూసెక్కులు వస్తుండగా అంతే మొత్తం వదులుతున్నారు. జూరాల వద్ద 1.56 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా దిగువకు 1.52 లక్షల క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయం నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6 గంటలకు 849.70 అడుగులకు చేరింది. మరోవైపు గోదావరిలో ప్రవాహం నెమ్మదించింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 10,358 క్యూసెక్కులు వస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో నిల్వ 31.92 టీఎంసీలకు (పూర్తి నిల్వ 80.5 టీఎంసీలు) చేరుకుంది. కడెం నుంచి 4 వేల క్యూసెక్కులు విడుదలవుతుండగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 8,326 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దిగువకు అంతే మొత్తం విడుదల చేస్తున్నారు. సుందిళ్లకు 3 వేల క్యూసెక్కులు, అన్నారానికి 11 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అంతే మొత్తం మేడిగడ్డ వైపునకు విడుదల చేస్తున్నారు. ప్రాణహిత, గోదావరి ప్రవాహాలు కలిసే మేడిగడ్డకు 5.52 లక్షల క్యూసెక్కులు వస్తున్నాయి. సమ్మక్కసాగర్ బ్యారేజీకి 5.54 లక్షల క్యూసెక్కులు వస్తుండగా అంతే దిగువకు వదులుతున్నారు. భద్రాచలం ఎగువన ఉన్న సీతమ్మసాగర్ బ్యారేజ్ వద్ద 8.53 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదయింది. భద్రాచలం వద్ద రెండు రోజులు ఉధృతంగా ప్రవహించిన గోదావరి శాంతించింది.

### బీహార్ ఉపఎన్నికల్లో సంచలనం..

## బీజేపీకి బలమైన బాంకిపూర్ లో ప్రశాంత్ కిశోర్ లీడ్




ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వివాదం, విద్యార్థి ఉద్యమాల అనంతరం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగిన ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు రసవత్తరంగా సాగుతోంది. ఇందులో బీహార్‌లోని బాంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. రాజకీయ వ్యూహకర్త నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జనసురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ ... తొలి రౌండ్ లెక్కింపులో స్పష్టమైన ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. దశాబ్దాలుగా బీజేపీకి తిరుగులేని అడ్డాగా ఉన్న బాంకిపూర్ స్థానంలో ప్రశాంత్ కిశోర్ లీడ్ సాధించడం ప్రస్తుత దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ స్థానానికి ప్రతినిధిగా ఉండి రాజ్యసభకు వెళ్లిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాజీనామాతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. అయితే, బీజేపీ చివరి నిమిషంలో అభ్యర్థిని మార్చడం, వైరి పక్షాల నుంచి గట్టి పోటీ ఎదురవ్వడంతో ఇక్కడ త్రిముఖ పోటీ ఏర్పడింది. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని దతియా, గుజరాత్‌లోని మంజల్పూర్ నియోజకవర్గాల్లోనూ ఓట్ల లెక్కింపు ఉత్కంఠభరితంగా సాగుతోంది. దతియాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేంద్ర భారతి అనర్హత వేటుతో ఖాళీ అయిన స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. ఇక్కడ బీజేపీ తరఫున తొలిసారి పోటీ చేస్తున్న అశుతోష్ తివారీకి, కాంగ్రెస్ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ గట్టి పోటీ ఇస్తున్నారు. మాజీ హోంశాఖ మంత్రి నరోత్తమ్ మిశ్రా అనుచరుల తీవ్ర నిరసనల మధ్య సాగిన ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనే ఆసక్తికరంగా మారింది. మొత్తంమీద, ఈ ఉపఎన్నికల ఫలితాలు దేశంలోని ప్రస్తుత ఓటర్ల మూడ్‌ను, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని స్పష్టంగా చూపించబోతున్నాయి.

# వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు..

హైదరాబాద్: ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం.. ఆ తర్వాత నట్టేట ముంచటం కాంగ్రెస్‌కు ఆనవాయితీగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఖమ్మం జిల్లాలో యువకుడి ఆత్మహత్య ఘటన ఆవేవన కలిగించిందన్న ఆయన.. జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ యువతను నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కానీ, ఎన్నికల ముందు డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ నేతలు బిల్డప్ ఇచ్చారు. కానీ, రెండున్నరేళ్లుగా జాబ్‌క్యాలెండర్ ఇవ్వలేదు. తెలంగాణ యువత.. ప్రత్యేకించి నిరుద్యోగులు నిర్వేదంలో ఉన్నారు. డిప్యూటీ సీఎం భట్టి నియోజకవర్గంలో వేణు అనే యువకుడు లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు ఇస్తే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని వేణు తన లేఖలో రాశాడు. అలాగే బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇచ్చారని కూడా గుర్తు చేశాడు. వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఛార్జ్‌షీట్ రాశాడు. బీఆర్ఎస్ హయాంలో 2 లక్షల 42 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం. హైదరాబాద్‌లో 142 ఫ్లైఓవర్లు నిర్మించిందెవరు? సచివాలయం కట్టించింది ఎవరు? బీఆర్ఎస్ హయాంలో చివర 48 వేల పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చాం. రేవంత్ పాలనలో విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మానవతా దృక్పతం లేకుండా సీఎం రేవంత్ వ్యవహరిస్తున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అని మాట్లాడారు. విద్యార్థుల విలువ సీఎం రేవంత్‌కు ఏం తెలుసు?. అసలు నిరుద్యోగులకు ఆయన ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?. పోలీసు ఉద్యోగాలు 20 వేలు ఖాళీ ఉన్నాయి. 7 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఎందుకిచ్చారు?. యూత్ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చింది. అశోక్? నగర్‌లో సాక్షాత్తు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు విలువ లేదు. ముఖ్యమంత్రి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నా రాహుల్ పట్టించుకోరా? ఇతర రాష్ట్రాల్లో విద్యార్థులపై దాడులు జరిగితే వెళ్తున్న ఆయన.. అసలు హైదరాబాద్‌కు ఎందుకు రావడం లేదు?. తెలంగాణ వైపు చూసే దమ్మే ఆయనకు లేదా? కాంగ్రెస్, బీజేపీ యువతను వాడుకుంటోంది. రాహుల్, రేవంత్ తెలంగాణ యువతను మోసం చేశారు. వాళ్లు ఇద్దరు ప్రకటించిన డిక్లరేషన్లు, కార్డులు క్రిమినల్ వేస్ట్. మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం రూ.100 కోట్లు ఖర్చు చేయడం క్రిమినల్ వేస్ట్. అత్యధిక క్రిమినల్ కేసులున్న వ్యక్తి సీఎం కావడం క్రిమినల్ వేస్ట్. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది. వేణు సూసైడ్‌కు సమాధానం చెప్పే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని కేటీఆర్ నిలదీశారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు అప్లికేషన్ ఫారాలు నింపడం రాదని రేవంత్ అన్నారు. ఆ మాటలకు మేం బాధపడ్డాం. అసలు ఆయనకు ఎన్నికల అఫిడవిట్ ఫారం నింపడం వచ్చా?. ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్మాణాలు తెలుసు.. కాంగ్రెస్‌కు ఎలా సమాధి కట్టాలో తెలుసు. ఆత్మహత్యలు చేసుకోవద్దని విద్యార్థులను కోరుతున్నాం. మళ్లీ పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు కదా.. ముందు ఆ హామీని నెరవేర్చండి. యువత సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రండి అని కేటీఆర్ రేవంత్ సర్కార్‌కు సవాల్ విసిరారు.

### ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు..

## ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనం

మొదటి పేజి తరువాయి

కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఏడు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,61,197 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం విరామం తీసుకోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడో రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను గణాంకాలతో సహా తెలియజేశారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మరోవైపు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఆదివారం కూడా విశేష ఉత్సాహంతో పాల్గొనడం, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని లోకేశ్ అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరును వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన పరాకాష్టకు చేరింది

మొదటి పేజి తరువాయి

దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ఆలూరు బీసీ ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన తీరుపై జగన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా? అర్ధరాత్రి 2:45 గంటలకు వందలాది పోలీసులతో ఇంటిపై దాడి చేసి, తలుపులు బద్దలుకొట్టి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని జగన్ నిలదీశారు. చిప్పగిరి మండలం నేమకల్లులో టీడీపీ శ్రేణులు తమ పార్టీ నాయకుడి ఇంటిపై దాడి చేయగా, ప్రాణభయంతో ఆ కార్యకర్త ఎమ్మెల్యేకు ఫోన్ చేశాడని జగన్ వివరించారు. బాధితుడికి అండగా నిలబడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపైనే టీడీపీ వారు రాళ్లతో దాడి చేశారని, ఈ ఘటనలో ఆయన సోదరుడు గాయపడ్డాడని తెలిపారు. వాస్తవానికి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాల్సింది పోయి, బాధితుడైన ఎమ్మెల్యేపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. అర్ధరాత్రి పోలీసులు జరిపిన దౌర్జన్యం బయటకు రాకూడదనే భయంతోనే ఎమ్మెల్యే ఇంట్లోని సీసీటీవీ హార్డ్‌డిస్క్‌లను తీసుకెళ్లారని, సాక్ష్యాలను కాపాడాల్సిన పోలీసులతోనే సాక్ష్యాలను మాయం చేయిస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే తరహా రాజకీయ కక్ష సాధింపు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని జగన్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ మహ్మద్ ముస్తఫా, ఆయన కుమారుడిపై కూడా వ్యాపార వివాదాన్ని అడ్డుపెట్టుకుని కిడ్నాప్ కేసు బనాయించారని, పోలీసులకు అప్పగించిన వ్యక్తిని కిడ్నాప్ చేశారని కేసు పెట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారని జగన్ అన్నారు. డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.9,500 కోట్ల విద్యా, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల భృతి హామీ ఏమైందని నిలదీశారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. "అధికారం, పోలీసు బలం శాశ్వతం కాదు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అర్ధరాత్రి అరెస్టులు చేసినా వైసీపీ వెనక్కి తగ్గదు. బాధితులకు అండగా నిలుస్తూ అరాచక పాలనపై పోరాటం కొనసాగిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

## 'జంగిల్ రాజ్'ను అంతం చేసి నాగరిక సమాజం నిర్మిస్తున్నాం

మార్కెట్‌లో నెలకొన్న వ్యవస్థాగత లోపాలు, భారీగా పేరుకుపోయిన అమ్ముడుపోని ఇళ్ల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన విశ్లేషించారు. ఆస్తులు కొనుగోలు చేసేటప్పుడు, తమ జీవితకాల సంపాదనను పెట్టుబడిగా పెట్టే ముందు "కూతురికి పెళ్లి సంబంధం చూసినంత" శ్రద్ధ వహించాలని కొనుగోలుదారులకు ఆయన సూచించారు. హైడ్రా కార్యకలాపాలు లేని ఢిల్లీ, విజయవాడ, కరీంనగర్ వంటి నగరాల్లోనూ రియల్ ఎస్టేట్ రంగం మందగించిందని రంగనాథ్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ప్రస్తుత స్తబ్ధతకు అంతర్జాతీయ, ఆర్థిక కారణాలే ప్రధానమని అన్నారు. "నగరంలో ప్రస్తుతం దాదాపు 3 నుంచి 3.5 లక్షల వరకు ఫ్లాట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగాల్లో వస్తున్న మార్పులు, అధిక వడ్డీ రేట్ల వల్ల డిమాండ్ పడిపోయింది. చదరపు అడుగుకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకు ఉన్న ధరలు సగటు పౌరుడికి అందుబాటులో లేవు" అని ఆయన వివరించారు. ఈ అధిక ధరల వల్ల మధ్యతరగతి కుటుంబాలు 1,200 చదరపు అడుగుల ఫ్లాట్ కోసం రూ.2 కోట్ల వరకు చెల్లించి, 20 ఏళ్ల పాటు ఈఎంఐ ఉచ్చులో చిక్కుకుంటున్నాయని, మార్కెట్‌లో ఈ దిద్దుబాటు ఎప్పటినుంచో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

'జంగిల్ రాజ్'కు ముగింపు, మార్కెట్ పునర్నిర్వచనం

తమ చర్యల వల్ల రియల్ ఎస్టేట్ పరిశ్రమ నాశనమవుతోందన్న వాదనను రంగనాథ్ తోసిపుచ్చారు. తాము పరిశ్రమను నాశనం చేయడం లేదని, చట్టవ్యతిరేక పద్ధతులు, భూకబ్జాలను ఏరివేసి "రియల్ ఎస్టేట్‌ను పునర్నిర్వచిస్తున్నామని" స్పష్టం చేశారు. గతంలో పరిస్థితి ఒక 'జంగిల్ రాజ్'లా ఉండేదని, తమ ప్లాట్ కబ్జాకు గురైందా లేదా దానిపై ఎవరైనా నిర్మాణం చేపట్టారా అని చూసుకోవడానికి ప్రతి రెండు నెలలకోసారి యజమానులు వెళ్లాల్సి వచ్చేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు దాదాపు రూ.1.5 లక్షల కోట్ల విలువైన 3,350 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామని, ఈ ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇలాంటి భూములను పేద, మధ్యతరగతి ప్రజల కోసం గృహ నిర్మాణానికి కేటాయించ వచ్చని వెల్లడించారు. కేవలం బిల్డర్ మార్కెటింగ్ బ్రోచర్లు లేదా వారు ఇచ్చే 'లీగల్ వెట్టింగ్' పత్రాలను గుడ్డిగా నమ్మవద్దని కొనుగోలుదారులను రంగనాథ్ హెచ్చరించారు. "కూతురికి పెళ్లి చేసేటప్పుడు అబ్బాయి గుణం, నేపథ్యం గురించి కుటుంబ సభ్యులు ఎంతగానో ఆరా తీస్తారు. మరి కోట్లాది రూపాయలు వెచ్చించి ఆస్తి కొనేటప్పుడు మనం ఎందుకు ఆ పని చేయం?" అని ఆయన ప్రశ్నించారు. వివాదాస్పద భూములకు సైతం న్యాయవాదులు 'క్లియర్' రిపోర్టులు ఇస్తున్నారని, అందుకే కొనుగోలుదారులు క్షేత్రస్థాయిలో స్వయంగా విచారణ చేసుకోవాలని సూచించారు.

ప్రతి కొనుగోలుదారుడు మూడు ముఖ్యమైన విషయాలను తప్పక పరిశీలించాలని ఆయన సూచించారు:

1.హెచ్‌ఎండీఏ లేక్స్ మ్యాప్: కొనే ప్లాట్ చెరువు శిఖం (ఖీూ) లేదా బఫర్ జోన్‌లో ఉందో లేదో సరిచూసుకోవాలి. 2.భువన్ పోర్టల్: ఎన్ఆర్ఎస్‌సీ శాటిలైట్ డేటాతో సరిపోల్చుకుని, అది ప్రభుత్వ భూమి కాదని నిర్ధారించుకోవాలి. 3.స్థానిక విచారణ: స్థానికంగా ఉండే టీ కొట్టు దగ్గర మాట్లాడితే చాలు, అధికారిక పత్రాల్లో లేని ఎన్నో వివాదాల చరిత్ర బయటపడుతుంది.

వందేళ్ల భవిష్యత్తు కోసం..

తమ చర్యలు స్వల్పకాలిక లాభాల కోసం కాదని, నగరం యొక్క దీర్ఘకాలిక మనుగడ కోసమని రంగనాథ్ తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని 61% జలాశయాలు ఆక్రమణకు గురయ్యాయని, ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో తీవ్రమైన నీటి కొరత, విషపూరిత భూగర్భ జలాల సమస్యలు తప్పవని హెచ్చరించారు. "మేము నగరాన్ని కాంక్రీట్ శ్మశానంగా మార్చడానికి ఇక్కడ లేము" అని వ్యాఖ్యానించిన ఆయన, సింగపూర్ మాదిరిగా హైదరాబాద్‌ను ఒక నాగరిక సమాజంగా మార్చడమే తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే 100 నుంచి 200 ఏళ్ల వరకు ఆస్తులకు భద్రత, పర్యావరణానికి రక్షణ కల్పించడమే తమ అంతిమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

### రంగం భవిష్యవాణి..

## ప్రాణ నష్టం తప్పదంటూ స్వర్ణలత హెచ్చరిక

సికింద్రాబాద్: మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో కీలక ఘట్టమైన రంగం కార్యక్రమంలో భాగంగా భవిష్యవాణిలో స్వర్ణలత కీలక వ్యాఖ్యలు చేశారు. వర్షాలకు ప్రజలు కొట్టుకుపోతారు.. అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరించారు. ప్రజల తీరుపై అమ్మవారు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. నా పాదాల కింద నలిపేస్తా అంటూ వ్యాఖ్యలు చేశారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో కీలక ఘట్టమైన రంగం కార్యక్రమం భక్తుల మధ్య ఘనంగా జరిగింది. భవిష్యవాణి వినేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మాతంగి స్వర్ణలత రంగంలోకి వచ్చి అమ్మవారి తరఫున భవిష్యవాణి వినిపించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ.. ప్రజల తీరుపై అమ్మవారు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఏ ప్రమాదాలు వచ్చినా నేను కాపాడుతున్నా.. కానీ మీరు నా మాట వినడం లేదు. వావివరుసలు లేకుండా ఘోరాలు జరుగుతున్నాయని, అలాంటి వారిని వదిలిపెట్టనని పేర్కొన్నారు. అలాంటి వారిని తన పాదాల కింద నలిపేస్తానని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, అగ్ని ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలకు ప్రజలు కొట్టుకుపోతారు.. అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి అంటూ హెచ్చరించారు. ప్రజలు కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని, వారి ప్రవర్తన తనకు సంతోషం కలిగించడం లేదని అన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేస్తామని ఇచ్చిన మాటను కొందరు నిలబెట్టుకోలేదని స్వర్ణలత ప్రస్తావించారు. "మీ ప్రశ్నలకు నేనెందుకు సమాధానం చెప్పాలి.. నేను మిమ్మల్ని కాపాడుతున్నా.. మీరు నా మాట వినడం లేదు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలను విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. నన్ను కంట తడి పెట్టిస్తున్నారు. నన్ను గోరంతా కూడా సంతోష పరచలేదు. నా విగ్రహ ప్రతిష్ట చేస్తే కోరింది బంగారం అవుతుంది. ఆరు నెలలలో నా విగ్రహ ప్రతిష్ట చేయకుంటే.. నా పాదాల కింద నలిపేస్తా' అని అన్నారు. దీంతో, ఏడాదిలో విగ్రహ ప్రతిష్ట చేస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.

### గల్ఫ్ ఉద్రిక్తతలు తగ్గడంతో

## పసిడి ధరలు పెరిగే అవకాశం

హైదరాబాద్: భారత బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తాత్కాలికంగా సద్దుమణగడంతో ఈ వారం బంగారం ధరలు తిరిగి పుంజుకునే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా వెనక్కి తగ్గడం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. గత వారం పసిడి ధరల్లో తగ్గుదల నమోదైంది. పది గ్రాముల బంగారంపై సుమారు రూ. 710 మేర ధర తగ్గింది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు కూడా స్వల్పంగా క్షీణించాయి. సోమవారం ఉదయం నాటి ధరల ప్రకారం, హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,44,210గా ఉంది. అలాగే, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,32,190గా ఉండగా, 18 క్యారెట్ల ధర రూ. 1,08,150 వద్ద నమోదైంది. తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఖమ్మం నగరాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,44,600గా ఉండగా, న్యూఢిల్లీలో రూ. 1,44,360 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో హైదరాబాద్ మార్కెట్‌తో సమానమైన ధరలు నమోదయ్యాయి.

## కేరళలో భారీ వర్షాలు.. 9 జిల్లాల్లో స్కూళ్లకు సెలవు, రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్

కేరళ : కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆదివారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో, సోమవారం (ఆగస్టు 3) రాష్ట్రంలోని 9 జిల్లాల్లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ జిల్లా యంత్రాంగాలు ఉత్తర్వులు జారీ చేశాయి. కాసరగోడ్, కన్నూర్, కోజికోడ్, వయనాడ్, మలప్పురం, త్రిసూర్, ఇడుక్కి, కొట్టాయం, పత్తనంతిట్ట జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. అలప్పుళ జిల్లాలో ప్రస్తుతం సహాయక శిబిరాలుగా కొనసాగుతున్న పాఠశాలలు, కళాశాలలకు సెలవు ఇచ్చారు. అదేవిధంగా, వరద ప్రభావిత ప్రాంతాలైన చెంగన్నూర్, కుట్టనాడ్ తాలూకాల్లోని పాఠశాలలు, కళాశాలలు, వృత్తి విద్యా సంస్థలు (ప్రొఫెషనల్ కాలేజీలు), అంగన్‌వాడీలు, ట్యూషన్ సెంటర్లకు కూడా సెలవు ప్రకటించారు. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రాష్ట్రంలోని మొత్తం 14 జిల్లాలకు సోమవారం 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. దీని ప్రకారం, రాబోయే 24 గంటల్లో కొన్ని చోట్ల 7 నుంచి 11 సెంటీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నదుల నీటిమట్టాలను, కొండ ప్రాంతాల్లోని పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయ వద్దని అధికారులు సూచించారు. విపత్తు నిర్వహణ బృందాలను కూడా ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

### గ్రాడ్యుయేట్, గవర్నర్ కోటా

## ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలపై కాంగ్రెస్ కసరత్తు

హైదరాబాద్: శాసనమండలి సభ్యుల (ఎమ్మెల్సీ) ఎంపికపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. నవంబర్‌లో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా స్థానాలు, వచ్చే ఏడాది మార్చిలో జరిగే రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయా స్థానాల్లో అభ్యర్థిత్వాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రాథమికంగా చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలకు రెండేళ్ల కంటే తక్కువ సమయం ఉండగా వచ్చే మార్చిలో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ఆయా స్థానాల అభ్యర్థిత్వాలపై వ్యూహాత్మకంగా వ్యవహరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నల్లగొండ--ఖమ్మం--వరంగల్, హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు వచ్చే మార్చిలోపు ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పట్టభద్రుల స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వాణీదేవీ, తీన్మార్ మల్లన్న పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఏడాది నవంబర్‌లోనే ఓటరు నమోదు నోటిఫికేషన్ వస్తుందని రాజకీయ వర్గాల అంచనా. అప్పటి నుంచే ఓటర్ల నమోదు హడావుడి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాలకు పదిమందికిపైగా ఆశావహులు టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ స్థానానికి టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనతోపాటు ఉపాధ్యాయ సంఘాల నేత, టీపీసీసీ అధికార ప్రతినిధి జి. హర్షవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీశ్ యాదవ్‌తోపాటు పలు విద్యాసంస్థల అధినేతలు కూడా పోటీ పడుతున్నారు. ఇక నల్లగొండ--ఖమ్మం--వరంగల్ స్థానం నుంచి తెలంగాణా డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనతోపాటు ఖమ్మం జిల్లా యువనేత డాక్టర్ జి.లోకేశ్ యాదవ్, వరంగల్ జిల్లాకు చెందిన దొమ్మాటి సాంబయ్య, నమిండ్ల శ్రీనివాస్, కాశీరాం నాయక్, నల్లగొండ నుంచి చనగాని దయాకర్ కూడా టికెట్ ఆశిస్తున్నారు. వీరిలో ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై త్వరలోనే పూర్తిస్థాయి కసరత్తు ప్రారంభమవుతుందని టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి. గవర్నర్ కోటా కింద ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్యల పదవీకాలం నవంబర్‌లో ముగియనుంది. ఎస్సీ, ఓసీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురి పదవీ విరమణతో ఖాళీ కానున్న స్థానాలకు అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయాన్ని పాటించాలని అధిష్ఠానం భావిస్తోంది. ఇందులో రెండు స్థానాలు బీసీలకు, ఒకటి ఎస్సీలకు ఇవ్వాలనేది ఆ పార్టీ నేతల ఆలోచనగా కనిపిస్తోంది. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచి?చన తర్వాత గౌడ, ముస్లిం, మాల, వెలమ, లంబాడీ, ఎంబీసీ సామాజిక వర్గాలకు ఎమ్మెల్సీలుగా అవకాశమిచ్చింది. అందువల్ల నేపథ్యంలో ఈసారి మున్నూరుకాపు, యాదవ, పద్మశాలి, ముదిరాజ్, మాదిగ సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లను పరిశీలించే అవకాశాలున్నాయి. ఒకవేళ ఓసీలకు ఇవ్వాల్సి వస్తే వైశ్య, బ్రాహ్మణ, కమ్మ సామాజిక వర్గాలకు అవకాశం లభించనుంది. ఇదిలాఉండగా, దేశవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి యువతకు అవకాశాలు కలి?పస్తారని, రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు ఓసీలకు కేటాయిస్తారని, గవర్నర్ కోటాలో బీసీ, ఎస్సీలకు అవకాశమిస్తారనే మరో చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతుండటం గమనార్హం.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

జనరల్ న్యూస్

మంగళవారం - 04- ఆగష్టు- 2026

# మల్లన్న గుట్ట అయ్యప్ప స్వామి ఆలయంలో

నిర్మల్ జిల్లా: జిల్లా కేంద్రంలోని మల్లన్న గుట్ట అయ్యప్ప స్వామి ఆలయంలో నిన్న అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగుల చోరీ. ఆలయంలోకి చొరబడిన దుండగులు 10 కేజీల వెండితో పాటు 2తులాల బంగారం అపహరణ. సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న డి.ఎస్.పి శ్రీనివాస్, క్లూస్ టీం బృందం సభ్యులు.

# యాంకర్ బైట్ విజువల్: ఇందన్పల్లి అటవీశాఖ కార్యాలయం ఎదుట ఆదివాసుల ఆంధోళన, మద్దతు తెలిపిన ఖానాపూర్ ఎమ్మెల్యే. బొజ్జ

**ఆదివాసుల పై దాడిచేసిన ఫారెస్ట్ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ .**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్పల్లి అటవీశాఖ కార్యాలయం ఎదుట రహదారి పై రస్తారొఖో కు దిగిన ఆదివాసులు, వారికి మద్దతుగా అక్కడ కు చేరుకొని అటవీశాఖ అధికారులపై మండిపడిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్. ఇందన్పల్లి వాగులోకి చేపల వేటకు వెళ్ళిన ఐదుగురు గిరిజన యువకులను అకారణంగా దూషిస్తూ దాడి చేసి నిర్బంధించిన ఇందన్పల్లి రేంజ్ ఆఫీసర్ లక్ష్మినారాయణ, విషయం తెలుసుకొని రస్తారొఖో కు దిగిన ఆదివాసులు దాదాపు నాలుగు గంటలు కొనసాగిన రస్తారొఖోవారికి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే , ఇరవై నాలుగు గంటల్లో దాడికి పాల్పడిన అధికారిని సస్పెండ్ చేయాలని లేకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించిన ఎమ్మెల్యే, అటవీశాఖ అధికారుల అత్యుత్సాహాన్ని సహించమని మాని ఓపికను చేతకాని తనం అనుకుంటే ఊరుకునేది లేదన్న ఎమ్మెల్యే. అటవీశాఖఉన్నతాధికారులతో పోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే వారి హామీ మేరకు ఆందోళన విరమించిన ఆదివాసులు.

# డయల్-100 కాల్‌కు వెంటనే స్పందించి సమయస్ఫూర్తితో ఉరివేసుకున్న వ్యక్తి ప్రాణాలను కాపాడిన చండూరు పోలీస్ హెడ్ కానిస్టేబుల్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).చండూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్,విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి ప్రదర్శించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు. రాత్రి ఉడతలపల్లి గ్రామంలో భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతోందని డయల్–100 ద్వారా సమాచారం అందడంతో, విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్ వెంటనే స్పందించి కేవలం 5 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడికి వెళ్లి పరిశీలించగా, ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంటనే సమయస్ఫూర్తితో ఇంటి ప్రధాన ద్వారం (మెయిన్ డోర్)ను పగులగొట్టి లోపలికి ప్రవేశించి, ఉరిని తొలగించి బాధితుడికి తక్షణ ప్రాథమిక సహాయం అందించారు.అనంతరం అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించారు. హెడ్ కానిస్టేబుల్ ఆదిమూలం శ్రీనివాస్ చూపిన అప్రమత్తత, ధైర్యసాహసాలు, సమయానుకూల స్పందనను స్థానిక ప్రజలు,ఉన్నతాధికారులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు వేగంగా స్పందిస్తూ ప్రజల ప్రాణ రక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# దమ్మాయిగూడలో ఎంఎంసీ కమిషనర్ విస్తృత క్షేత్ర పర్యటన

**రహదారులు, పారిశుద్ధ్యం, ట్రేడ్ లైసెన్సులు, చెరువు మరమ్మతులపై అధికారులకు ఆదేశాలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 03:-మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఏఎంసీలు, ఏసీపీ, వివిధ శాఖల అధికారులతో కలిసి దమ్మాయిగూడ పరిధిలోని ఎంఎల్ఆర్ కాలనీ, వీఎంఎస్ హోమ్స్, పోచమ్మగుడి, దమ్మాయిగూడ పాత గ్రామం, సాయి ప్రసన్న కాలనీల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రహదారులు, పారిశుద్ధ్యం, పౌర వసతులు, డ్రైనేజీ, ప్రజా సేవల అమలును పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.సత్యనారాయణ కాలనీ నుంచి శ్రీ సాయి ఇంద్రప్రస్థ కాలనీ గేటు వరకు రహదారి పనులు చేపట్టాలని, బోనాల పండుగకు ముందే పోచమ్మగుడి సమీపంలో తాత్కాలికంగా రహదారిని పునరుద్ధరించి అనంతరం సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇంద్రమ్మ చెరువు స్లూయిస్ గేట్‌ను నీటిపారుదల శాఖ సమన్వయంతో మరమ్మతు చేయాలని ఆదేశించారు.వ్యాపార సంస్థల తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని, లైసెన్సు లేని సంస్థలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్త నిర్మాణాల్ని అధికారిక సీ అండ్ డీ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌తో అనుసంధానం అయ్యేలా చూడాలని, అక్రమంగా నిర్మాణ వ్యర్థాలు పారబోయేవారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారుల పక్క భూగాలను సమతలీకరించడం, అడ్డంకులను తొలగించడం, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ఖాళీగా ఉన్న ప్లాట్ బాక్స్‌లలో మొక్కలు నాటడం లేదా ఉపయోగం లేని వాటిని తొలగించి పాదచారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.అన్ని శాఖలు సమన్వయంతో నిర్దేశ గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన, పరిశుభ్రమైన, సురక్షితమైన పౌర వసతులు అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతం. శశి పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టించాలి.

**జననం నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.**

**ఇది శిశువుకు రోగ నిరోధక శక్తి పెంపొందించడం**

**లో కీలకపాత్ర పోషిస్తుంది.జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్ పిలుపు.**

**పానగల్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పోస్టర్ విడుదల.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.తల్లిపాలే బిడ్డకు అమృతం అనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రాహుల్ అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రాహుల్ మాట్లాడుతూప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు . ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పోషక విలువలు, శిశువుకు అవసరాన్ని ఆరోగ్యాల నుంచి రక్షించే తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించడమేనని పేర్కొన్నారు.తల్లి నుంచి వచ్చే తొలి చిక్కని పాలు (కొలస్ట్రం) శిశువుకు అమృతంతో సమానమని, అది శిశువు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, జననం నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కాలంలో నీరు, తేనె, ఇతర ద్రావణాలు లేదా ఆహార పదార్థాలు ఇవ్వకూడదన్నారు. తల్లి స్తన్యం ఆరోగ్యంతో ఉన్నపుడికీ సాధ్యమైనంత వరకు తల్లిపాలే ఇవ్వాలన్నారు, శిశువుకు అవసరమైన ప్రతిసారి తల్లిపాలు అందించాలని సూచించారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని, ఆరు నెలల పాటు పూర్తిగా పాలిస్తే తల్లుల్లో గర్భధారణ అవకాశాలు కూడా గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ మార్గదర్శకాలను ప్రతి తల్లి తప్పనిసరిగా పాటించాలని, ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు శిశువు జన్మించిన వెంటనే గంటలోపే తల్లిపాలు పట్టించేలా వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రతి గర్భిణికి ప్రసవానికి ముందే తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా శిశు సంక్షేమ కార్యక్రమ అధికారి డా. అశ్వినుల్లి దీప మాట్లాడుతూ, తల్లి–శిశువు కొంతకాలం వేరుగా ఉండాల్సిన పరిస్థితులు వచ్చినా తల్లిపాలను సేకరించి శిశువుకు ఎలా అందించాలో బాలింతలకు శిక్షణ ఇవ్వాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి గర్భిణీ, బాలింతలకు తల్లిపాల ప్రయోజనాలను వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పి. శంకర్, అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమ అధికారి డా. అబ్దుల్ జమీర్, మెడికల్ ఆఫీసర్ డా. నసీహా తబస్సుమ్, సూపర్వైజర్ వెంకటమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ సమస్యలపై కమిషనర్‌కు ఎమ్మెల్యే వినతి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 03:-ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ఎంఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి కలిసి వినతిపత్రం అందజేశారు.నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీల అభివృద్ధికి సంబంధించిన ప్రజల వినతులను కూడా పరిశీలించాలని కోరారు.సమస్యలను పరిశీలించిన కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి అర్హత కలిగిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం కొనసాగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలి నగర్‌లో పందుల బెడద నివారించండి

**నల్గొండ పట్టణంలోని 17, 35 డివిజన్ల పరిధిలోని పద్మశాలి నగర్‌లో పందుల బెడదను వెంటనే నివారించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యడిమాండ్ చేశారు.**



సోమవారం సిపిఎం 17, 35 డివిజన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ బతుకమ్మ కుంటకు ఆనుకొని సుమారు 150 ఓట్లు ఉన్న చిన్న పద్మశాలి నగర్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో పందులు స్వేచ్ఛగా సంచరిస్తున్నాయని తెలిపారు. వాటిని నివారించడంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే బతుకమ్మ కుంట కట్టపై పాత పరుపులు, సోఫా సెట్లు, ఇళ్ల కూల్చివేత మట్టి తదితర వ్యర్థాలను పడేయడంతో ఆ ప్రాంతం మరో డంపింగ్ యార్డుగా మారిందని, వెంటనే శుభ్రపరిచి పందుల బెడదను నివారించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం 17, 35వ డివిజన్ శాఖ కార్యదర్శి గంజి నాగరాజు, కాలనీవాసులు ముషం రమేష్, ముషం వెంకటేశ్వర్లు, ముషం శేఖర్, ముషం గణేష్, పుట్టబత్తుల దశరథ, పున్న జానకి రాములు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటుచేసిన క్లాసిక్ సెలూన్ బ్యూటీ పార్లర్ ప్రారంభం .

నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్లగొండ పట్టణంలోని హైదరాబాదు రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లాసిక్ సెలూన్ & బ్యూటీ పార్లర్ ను నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి , 35వ డివిజన్ కార్పొరేటర్ ఐటికాల మంగమ్మ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.

**దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కే .ఏసురత్నం**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కే ఏసురత్నం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కే ఏసురత్నం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డేవలప్ డిక్లరేషన్ హామీ అమలు తక్షణమే చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్త పథకం ద్వారా 12 లక్షలు ప్రతి దళిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అసైన్డ్ భూములకు పూర్తిస్థాయి భూమి హక్కును కల్పించాలని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని ,పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలని కోరారు. ఎస్సీ సబ్ ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలని, ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని పోడు వ్యవసాయం చేస్తున్న దళితులకు తక్షణమే పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు . వెంటనే ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని వినయపూర్వకంగా కోరారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాదు లోకల్ గైడ్ ఆగస్టు 3: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం సంబంధిత అధికారుల ప్రాథమిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 109 ఫిర్యాదులు అందాయన్నారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిర్దీత సమయంలో ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్‌ఓ ప్రవంతి, ఏవో వర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహ ప్రతిష్ఠాపన



నారాయణపేట ఆగస్టు 3:నారాయణపేట జిల్లా మగనూరు మండలం, కొల్లూర్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని సోమవా రం ఘనంగా ఆవిష్కరించారు.కార్యక్రమానికి ముందు గ్రామంలో విజయ సంకల్ప యాత్రను నిర్వ హించారు. డప్పు చప్పుళ్ళ తో ఈ యాత్ర శోభాయమా నంగా సాగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కావలి కార్తీక్ గ్రామ సర్పం చ్ మద్దు రాములు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు.విగ్రహ దాతగా హైకోర్టు న్యాయ వాది ప్రకాష్ రాజ్ ఈ విగ్ర హాన్ని పూర్తిగా తన సొంత ఖర్చుతో, విగ్రహ దాతగా నిలిచారు. ఈ సందర్భంగా అడ్వకేట్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆయన ఈ సంకల్పంతో ఉన్నారని, అంబేద్కర్ విగ్రహం పక్కనే మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఉండాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. సమాజం లో నిజమైన మార్పు రావాలంటే అంబేద్కర్ సిద్ధాంతంతో పాటు పూలే సిద్ధాంతాలను కూడా ఆచ రణలోకి తీసుకురావా లన్నారు. విద్య, సామాజిక సమానత్వం, మూఢనమ్మ కాల నిర్మూలన అనే పూలే ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం కావాలి" అని ఆయన అన్నారు.అడ్వకేట్ రాజు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఈ దేశంలో విద్యా విప్లవానికి బీజం వేసిన మహనీయుడు. ఆయన చూపిన బాటలోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయాన్ని స్థాపించారన్నారు. ఈ ఇద్దరి విగ్రహాలు ఒకే చోట ఉండటం మన గ్రామానికి గర్వకారణం. యువత ఈ మహనీయుల ఆశయాలను చదివి, ఆచరించి, సమాజంలో మార్పు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దు రాములు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలతో పాటు కె.వి. నరసింహ, వినోద్, ఈడిగి స్వామి, ఈడిగి శంకర్ గౌడ్, రాజు, తిరుమలేష్, రాకేష్, శంకర్, మొగిని, రాము, నవీన్, మహేష్, రఘు, ఉస్మేన్, ఉసేనప్ప, బాలు, సునీల్, ఆనంద్, సురేష్, ఉమేష్, రాజా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, వివిధ దళిత సంఘాల సభ్యులు, ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే 2026 -27వ ఆర్థిక సంవత్సరానికి ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సేవలను పునరుద్ధరించాలి.

ప్రస్తుతం విధుల్లో ఉన్న 636 మంది ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సేవలను యధావిధిగా కొనసాగించాలి వేతనాలను తక్షణమే విడుదల చేయాలి

భూభారతి ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సమస్యల పై జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాల సమర్పణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ప్రభుత్వం వెంటనే 20 26 27వ ఆర్థిక సంవత్సరానికి భూభారతి ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సేవలను పునరుద్ధరించాలని. భూభారతి ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కోఆర్డినేటర్ జానీ పాషా జిల్లా కోశాధికారి నాగరాజులు కోరారు. తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపుమేరకు భూభారతి యఫ్ టి ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి ఎఫ్ టి ఎస్ లో ప్రస్తుతం విధుల్లో ఉన్న 636 మంది ఉద్యోగుల సేవలను యధావిధిగా కొనసాగించాలని వెంటనే వేతనాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు గత ఏడేళ్ల సంవత్సరాలుగా రాష్ట్ర రెవెన్యూ శాఖలో భూసంబంధిత సేవల నిర్వహణలో ఎఫ్ టి ఎస్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు . ధరణి నుండి భూభారతి వరకు ప్రభుత్వ లక్ష్యాల అమలులో నిరంతరం సేవలందిస్తూ, రైతులు మరియు ప్రజలకు భూ రికార్డుల నిర్వహణ, సాంకేతిక సహాయం, ఫీల్డ్ స్థాయి సేవలలో విశేషంగా పనిచేస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం, సేవల పునరుద్ధరణలో ఆలస్యం, పెండింగ్ వేతనాల చెల్లింపులు జరగకపోవడం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం వెంటనే 2026–27 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సేవలను పునరుద్ధరించాలని, ప్రస్తుతం విధుల్లో ఉన్న 636 మంది ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సేవలను యథాతథంగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్‌లో . ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల వివరాలను నమోదు చేసి ప్రతి నెలా సమయానికి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తితో కోరారు. అదేవిధంగా భూభారతి పోర్టల్ నిర్వహణలో అనుభవజ్ఞులైన ఎఫ్ టి ఎస్ ఉద్యోగులకు తగిన గుర్తింపు కల్పించి, వారి సేవలను నిరంతరంగా వినియోగించేలా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్లు, అదనపు రెవెన్యూ కలెక్టర్లు, కలెక్టరేట్ అధికారులు వినతిపత్రాలను స్వీకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు ఉద్యోగుల ప్రతినిధులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన అనుకూల నిర్ణయం తీసుకుంటుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన రెవెన్యూ సేవలు నిరంతరంగా అందించాలంటే ఎఫ్ టి ఎస్ ఉద్యోగుల సేవలను కొనసాగించడం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఎఫ్ టి ఎస్ ఉద్యోగులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా కోఆర్డినేటర్లు మరియు సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటుతూ ప్రభుత్వానికి తమ విజ్ఞప్తిని వినిపించారు . ఈ కార్యక్రమంలో భూభారతి ఎఫ్ టి ఎస్ జిల్లా నాయకులు నదీమ్ ,అశోక్ ,సరేష్ ,హర్ష ,బాలాజీ, వాలు ,సతీష్ ,అవినాష్, ,ముబీన్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో.. రాంనగర్ కాలనీ రామస్వామి దేవాలయం నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక!




కుత్బుల్లాపూర్ ఆగస్టు 03 (లోకల్ గైడ్ ప్రతినిధి)వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో..:02-08-2026 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు రాంనగర్ కాలనీ రామస్వామి దేవాలయం నాగర్ కర్నూల్ జిల్లా నందు తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు కల్వరాల శ్రీనివాసులు, అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్, ,ఉపాధ్యక్షులుమనిగిల్లా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శినర్సాయిపల్లిశ్రీనివాసులు, కోశాధికారిపంతులచంద్రమౌళి, సలహాదారులు జె శ్రీనివాసులు, ఈ కార్యక్రమం సందర్భంగా అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ కమిటీని ఏకగ్రీవంగానియమించుకోవడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు అందరం కలిసికట్టుగా అన్ని కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తామని వారు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంగళవాద్య కళాకారుల సంఘము

## లిఫ్ట్ పేరుతో దోపిడీ.. ఆరుగురు అరెస్ట్ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరింపు

రూ.5 వేల నగదు, గూగుల్ పే ద్వారా రూ.800 దోపిడీ

కత్తి, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 03:-లిఫ్ట్ కావాలంటూ ద్విచక్ర వాహనదారుడిని నమ్మించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి నగదు, ఆన్‌లైన్‌లో డబ్బులు దోచుకున్న ఆరుగురు యువకులను ఆల్వాల్ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బాధితుడిని నిందితులు లిఫ్ట్ కావాలని కోరారు. బాధితుడు అంగీకరించడంతో అతడిని మాటల్లో పెట్టి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ కత్తితో బెదిరించి అతని వద్ద ఉన్న రూ.5 వేల నగదును లాక్కోవడంతో పాటు, గూగుల్ పే ద్వారా మరో రూ.800 తమ ఖాతాకు బదిలీ చేయించుకుని పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి నిందితులను గుర్తించారు. అనంతరం ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తి, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు పంపింది. ఇదే తరహా దోపిడీ ఘటనల్లో వీరి ప్రమేయం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.అపరిచితులకు లిఫ్ట్ ఇవ్వొద్దురాత్రి వేళల్లో అపరిచితులకు లిఫ్ట్ ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఇలాంటి ఘటనలు ఎదురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## బాధితులకు కొండంత అండగా పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్

- తిరుమలాయపాలెం మండలంలోని 26 గ్రామాల్లో ఆర్థిక సాయం అందజేత
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో 60 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పంపిణీ

తిరుమల పాలెం, ఆగస్టు3: లోకల్ గైడ్:తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు తిరుమలాయపాలెం మండలంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జూలై 1 నుంచి జూలై 31 వరకు వివిధ కారణాలతో మరణించిన మొత్తం 60 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున.. మొత్తం రూ. 6 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మండల పరిధిలోని తిరుమలాయపాలెం, బాలాజీనగర్ తండా, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, అజ్మీరా తండా, జల్లెపల్లి, హైదర్‌సాయిపేట, పాతర్లపాడు, గోల్‌తండా, చంద్రుతండా, మేకలతండా, మేడిదపల్లి, మహ్మదాపురం, ఇస్లావత్‌తండా, రఘునాథపాలెం, కాకరవాయి, జూపెడ, రాజారం, బచ్చోడుతండా, బచ్చోడు, బీరోలు, ఏలువారిగూడెం, దమ్మాయిగూడెం, ఎర్రగడ్డ తండా మొత్తం 26 గ్రామాల్లో బాధితుల ఇళ్లకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ సహాయాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ప్రతి నెల క్రమం తప్పకుండా పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధితులకు ఆర్థిక సాయం అందిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొండంత అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## ఫాతిమా--కాజీపేట, దర్గా పై ఓవర్ బ్రిడ్జిలను పూర్తి చేయాలి

సిపిఎం పార్టీ కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య.




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు03(లోకల్ గైడ్ న్యూస్ ):హనుమకొండ,ఫాతిమా కాజీపేట, దర్గాలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అన్నారు, సోమవారం రోజున కలెక్టరేట్ గ్రీవెన్స్ లో సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రవి కి వినతిపత్రం అందించారు,ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ బ్రిడ్జిలు అసంపూర్తిగా మిగిలిపోయాయని తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదును కలుపుతూ రెండ వ రాజధానిగా ఉన్న వరంగల్ కు ఏకైక రవాణా మార్గం కాజీపేట బ్రిడ్జి మాత్రమేనని ఈ బ్రిడ్జి తన జీవిత కాలాన్ని కూడా కోల్పోయి బీటలు వారిందని నిత్యం వేలాది వాహనాలు ఈ బ్రిడ్జి గుండా ప్రయాణిస్తుంటాయి, ఏదైనా ఒక వాహనం ఈ బ్రిడ్జి పై పాడైతే కిలోమీటర్ మేర ట్రాఫిక్ స్తంభించిపోయి ప్రజా రవాణా అస్తవ్యస్తంగా మారుతుందని దీనితో అత్యవసర వైద్యం అందాల్సిన రోగులు, ఆఫీసులకు వెళ్లాల్సిన ఉద్యోగులు, కాలేజీ స్కూళ్లకు వెళ్లాల్సిన విద్యార్థులు, షాపింగ్ మాల్స్ లో పనిచేసే కార్మికులు సమయానికి చేరుకోలేక అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ బ్రిడ్జిపై అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కూడా కోల్పోయారని ఒకే బ్రిడ్జి ఉండడం వలన ఇలాంటి పరిస్థితి ఉందని అందుకే ప్రభుత్వం హడావుడిగా రెండవ బ్రిడ్జిని ప్రారంభించి దానికి సరిగా నిధులు ఇవ్వకపోవడం వలన పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, అలాగే దర్గా లోని బ్రిడ్జి కూడా అసంపూర్తిగా నిలిపివేశారని ఈ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రయాణికులు రైల్వే గేట్ పడటం వలన తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రతిరోజు సుమారు 200 వాహన, వాణిజ్య రైళ్లు ఈ ప్రాంతం గుండా ప్రయాణిస్తుంటాయని అవి రాక పోకల సందర్భాల్లో దర్గాలోని రైల్వే గేటు వేయడం వలన ఈ ప్రాంతం గుండా ప్రయాణించే బట్టు పల్లి, కడిపి కొండ, కొత్తపల్లి, అమ్మవారిపేట, దర్గా గాంధీనగర్, ఇందిరానగర్, వరంగల్ కు వెళ్లాల్సిన ప్రజలు సమయానికి చేరుకోలేక పోతున్నారని ప్రజా అవసరాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే బ్రిడ్జిల నిర్మాణం పూర్తయ్యే విధంగా బడ్జెట్ విడుదల చేసి సంబంధిత కాంట్రాక్టర్లచే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ఈరోజు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు,సానుకూలంగా స్పందించిన ఇంచార్జ్ కలెక్టర్ రవి సంబంధిత ఆర్ అండ్ బి ఈ ఈ కి బ్రిడ్జి పనులు ప్రారంభించి పూర్తి చేసే విధంగా ప్రభుత్వంతో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తొట్టె మల్లేశం, జంపాల రమేష్, కుమార్, మనోరమ పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి ...... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు- 03: లోకల్ గైడ్:ప్రజలు తమ సమస్యలు తెలిపి సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఖానాపురం హవేలీ శివారు టేకులపల్లికి చెందిన వి. వెంకటయ్య ఈ నెల తనకు వృద్ధాప్య పెన్షన్ డబ్బులు జమ కాలేదని తన బ్యాంకు ఖాతాలో ఆ డబ్బులు జమ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే నాజియా తన కుమార్తె తలసేమియా వ్యాధితో బాధపడుతున్నా రని, తన కుమార్తె కు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ, సెర్ప్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎం. సూర్య ప్రకాష్ పాపిరెడ్డి ఖమ్మం దేవరపల్లి హైవే ధంసలాపురం ఎంట్రీ ఎగ్జిట్ వద్ద ఉన్న తమ భూమికి దారి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడి ఎన్. హెచ్ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన వి. రామకృష్ణ తాను పి.జీ చదువుకున్నానని తనకు కంటికి సంబంధించిన దివ్యాంగత్వం ఉందని, తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఆగస్టు 1 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలుమొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారంతల్లిపాల ప్రాధాన్యంపై విస్తృత అవగాహన కల్పించాలి తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు 3: లోకల్ గైడ్:ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ ఆహారమని తెలిపారు. శిశువు పుట్టినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించేలా ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ఆరు నెలల కాలంలో శిశువు ఎదుగుదల, అభివృద్ధికి, రోగ నిరోధక శక్తికి అవసరమైన అన్ని పోషకాలు తల్లిపాలలోనే లభిస్తాయని అన్నారు.ఎక్స్‌క్లూజివ్ బ్రెస్ట్ ఫీడింగ్ అంటే బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు తప్ప మరే ఇతర ఆహారం లేదా పానీయం ఇవ్వక పోవడమేనని తెలిపారు. ఈ కాలంలో నీరు, పైపాలు, పాలపొడి లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వడం వల్ల శిశువుకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, వైద్యుల సూచన లేకుండా పాల పొడి లేదా డబ్బా పాలను వినియోగించరాదని సూచించారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి, ప్రాజెక్టు స్థాయి, అంగన్‌వాడీ కేంద్రాల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తూ ప్రతి శిశువుకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని అన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు, గర్భిణులు బాలింతలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి ఎ. ప్రమీల, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, పోషణ్ అభియాన్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర మార్బుల్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం

జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన నాయకత్వం ఎంపిక -- కార్మికుల సంక్షేమమే లక్ష్యమని నూతన కమిటీ స్పష్టం




ఖమ్మం నగరం -- గాంధీచౌక్ : లోకల్ గైడ్ , ఆగస్టు 3 : ఖమ్మం నగరంలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఖమ్మం నగర మార్బుల్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో కార్మికులందరి సమ్మతితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ, మార్బుల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం, భద్రత కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల మధ్య ఐక్యతే యూనియన్ బలమని, ప్రతి కార్మికుడు సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా షేక్ జానీ మియా, ప్రధాన కార్యదర్శిగా షేక్ గోరీమియా, కోశాధికారిగా బాడిస వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా నాయకులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, మార్బుల్ రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, కార్మికుల భద్రత, కనీస వేతనాల అమలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, ప్రమాద బీమా, వైద్య సదుపాయాలు, పిల్లల విద్య, గృహ వసతి వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తామని వెల్లడించారు.ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు, మార్బుల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం నాయకులు పరస్పరం అభినందనలు తెలుపుకొని, కార్మికుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

**నూతన కార్యవర్గ సభ్యులు:**

అధ్యక్షుడు -- షేక్ జానీ మియా, ప్రధాన కార్యదర్శి -- షేక్ గోరీమియా, కోశాధికారి -- బాడిస వెంకటేశ్వర్లు. అలాగే జిల్లా కమిటీ సభ్యులుగా లక్ష్మయ్య, ముదాం శ్రీనివాసరావు, ఎర్ర మల్లికార్జున్, అమరబోయిన లింగయ్య, పోతం విశ్వనాథం, పోతం శ్రీనివాసులు, చెల్లంకొండ లింగయ్య, గోద రామ్ ప్రసాద్, సారంగి రమణ, పల్లి మోతిరెడ్డి, రెంటపల్లి మోతిరెడ్డి, మోలాసా, నరసయ్య, మీరా, రామారావు, వహీద్, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.మార్బుల్ రంగ కార్మికుల ఐక్యతకు నిదర్శనంగా జరిగిన ఈ ఏకగ్రీవ ఎన్నికలు కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాయని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కొత్త కమిటీ నాయకత్వంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సభ్యులు ఆకాంక్షించారు.

## ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈత చెట్ల పెంపకం . కట్టంగూర్ సర్పంచ్ శ్యామల శేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. గ్రామాభివృద్ధితో పాటు గీతా కార్మికులకు స్థిరమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఈత చెట్లను నాటుతున్నామని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ తెలిపారు. సోమవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా కట్టంగూర్ పెద్ద చెరువు కట్టపై 1,600 ఈత చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈత చెట్లు పెరిగి ఫలితాలు ఇవ్వడం ప్రారంభించిన తర్వాత గీతా కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, వారి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. నాటిన ఈత మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్థులు కూడా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వర్డ్ సభ్యులు, ఎనుగు సైదులు శ్రీరామ్ సంధ్యా వీరెస్ ఏకుల సైదులు సుజాత, కార్యదర్శి శ్రవణ్, ఫీల్డ్ అసిస్టెంట్ మేడి విజయ్ మనోజ్ ఉపాధి హామీ, సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఆగస్టు 8లోగా అన్ని శాఖలు నివేదికలను డీపీఆర్వోకు అందజేయాలిప్రతి శాఖ నుంచి ఉద్యోగుల పేర్లను ప్రశంసాపత్రాలకు ప్రతిపాదించాలి

మినిట్ టు మినిట్ వారీగా కార్యక్రమాన్ని ముందుగానే ఖరారు చేయాలిస్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు 3: లోకల్ గైడ్:జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ముఖ్య అతిథి ప్రసంగాన్ని ఆగస్టు 11 నాటికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి శాఖ తమ శాఖలో చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షిప్తంగా పొందుపరిచిన నివేదికలను ఆగస్టు 8 లోగా డీపీఆర్వోకి అందజేయాలని ఆదేశించారు. సౌండ్ వ్యవస్థ ఏర్పాట్ల బాధ్యతను ఖమ్మం అర్బన్ తహసీల్దార్ చేపట్టాలని, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను డీపీఆర్వో ముందస్తుగా పరిశీలించి నిర్ధారించాలని సూచించారు.ప్రతి శాఖ నుంచి ప్రశంసా పత్రాల కోసం ఇద్దరు ఉద్యోగుల పేర్లను మాత్రమే ప్రతిపాదించాలని, వారి సేవా చరిత్ర మంచిగా ఉండాలని స్పష్టం చేశారు. వేదికపై జరిగే ప్రతి కార్యక్రమాన్ని మినిట్ టు మినిట్ వారీగా కార్యక్రమ పట్టికలో పొందుపరిచి ముందుగానే ఖరారు చేయాలని, కార్యక్రమ వ్యాఖ్యాతకు పూర్తి కార్యక్రమంపై ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు.ముఖ్య అతిథి రాకముందే అందరూ తమ స్థానాల్లో కూర్చునేలా చూడాలని ఆదేశించారు. స్టాల్స్‌ను ఆగస్టు 15 ఉదయం 6 గంటలకల్లా సిద్ధం చేయాలని,సాంస్కృతిక కార్యక్రమాల్లో వినిపించే పాటలను ముందుగానే ఎంపిక చేసి ఒక్కో పాట మూడు నుంచి నాలుగు నిమిషాలకు మించకుండా చూడాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తాజా నివేదికలతో వేడుకలకు హాజరు కావాలని తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆహ్వానితులకు ప్రోటోకాల్ ప్రకారం జిల్లా రెవెన్యూ అధికారి ద్వారా ఆహ్వానాలు పంపించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం మైదానం సిద్ధం చేయాలని, టెంట్లు, టేబుళ్లు, కుర్చీలు తదితర ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు.వ్యవసాయం, అనుబంధ శాఖలు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, ఉద్యాన, పశు సంవర్ధక, తదితర శాఖలు అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లను తహసీల్దార్ చేపట్టాలని సూచించారు.ప్రశంసా పత్రాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఆగస్టు 12 లోగా పంపించాలని, అగ్నిమాపక వాహనం సిద్ధంగా ఉంచాలని, అవసరమైన మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే పాఠశాల విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## రాళ్లపురం 31విద్యార్థులకు కొత్త దుస్తుల పంపిణీ

### నిరంజన్ -- సౌజన్య దంపతుల సేవా కార్యక్రమానికి గ్రామస్తుల ప్రశంసలు



చర్ల : లోకల్ గైడ్ :సమాజ సేవలో భాగంగా నిరంజన్--సౌజన్య దంపతులు చర్ల మండలంలోని రాళ్లపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొత్త దుస్తులను పంపిణీ చేసి అభినందనలు అందుకున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులు కొత్త దుస్తులు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నిరంజన్--సౌజన్య దంపతులు మాట్లాడుతూ, గ్రామంలోని విద్యార్థులకు అవసరమైన దుస్తులు, ఇతర మౌలిక సౌకర్యాల కొరత గురించి తమ మిత్రుడు మద్ది లక్ష్మీనరసింహారెడ్డి ద్వారా తెలుసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చిన్నారులకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యే గ్రామీణాభివృద్ధికి పునాది అని, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందితే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవలకు సంబంధించిన కార్యక్రమాలను కొనసాగిస్తూ అవసరమైన వారికి అండగా నిలుస్తామని తెలిపారు. చర్ల మండల యువ నాయకులు బోరా పెద్దిరెడ్డి, పరిటాల సంతోష్ మాట్లాడుతూ, విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు. నిరంజన్--సౌజన్య దంపతులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. దుస్తులు అందుకున్న విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, సమాజంలోని మరింత మంది దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు షబీనా, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి, గడ్డం సాయి, సృజన్, కొట్టే నవీన్, మూషిక ప్రవీణ్, బాలరాజు, అంగయ్య, భీమయ్య, ఉంగయ్య, గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు పలువురు యువకులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం.. నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు



కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :ప్రజలకు మరింత చేరువయ్యే బలమైన గ్రామ కమిటీల నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు కార్యక్రమం కొనసాగుతున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో భాగంగా సోమవారం తుమ్మలగూడెం, చొప్పాల గ్రామ పంచాయతీల్లో పర్యటించిన ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు గ్రామ స్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, చొప్పాల సర్పంచ్ తోలెం సావిత్రి, ఉప సర్పంచ్ కుమ్మరి సమ్మయ్య, సీనియర్ నాయకులు ఎట్టి నర్సయ్య, కోర్స బుచ్చయ్య, మండల నాయకులు తోలెం నారాయణ, తోలెం కృష్ణ, గోగు కిరణ్, గాంధర్ల నరేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు 03: లోకల్ గైడ్:దీర్ఘకాలంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఘనంగా సన్మానించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూలై 31 నాటికి పదవి విరమణ పొందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ లో అసిస్టెంట్ సిడిపిఓ గా పని చేస్తున్న జే.రత్నకుమారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయ డ్రైవర్ సి.హెచ్. నాగరాజు పదవి విరమణ వేడుకలు బాగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సుమారు 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు , సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ ఏ.ప్రమీల, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్.. దివంగత బానోత్ దేవి కుటుంబానికి ఆర్థిక చేయూత



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 3 : కారేపల్లి మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన బానోత్ దేవి ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందగా, సోమవారం ఆమె దశదిన కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ హాజరై బానోత్ దేవి చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేవి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ మత్రు నాయక్, వారి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ తన వంతు సహాయంగా దేవి కుమారుడు బానోత్ సురేష్‌కు రూ.3,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టసమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గ్రామ ప్రజలు పరస్పర సహకారంతో ఒకరికొకరు తోడుగా ఉంటే ఇలాంటి క్లిష్ట పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని దివంగత బానోత్ దేవికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## హైదరాబాద్‌లో పదిహేనేళ్ల నీతి భరతనాట్య అరంగేట్రం




కుత్బుల్లాపూర్ ఆగస్టు 03 (లోకల్ గైడ్ ప్రతినిధి)పదిహేనేళ్ల భరతనాట్య కళాకారిణి నీతి రౌదూర్ శనివారం సాయంత్రం బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో తన అరంగేట్రాన్ని ఘనంగా ప్రదర్శించింది.నీతి శాస్త్రీయ నృత్య ప్రయాణంలో ఈ అరంగేట్రం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఎన్నో సంవత్సరాల క్రమశిక్షణతో కూడిన సాధనకు ఇది పరిపూర్ణ రూపం. ఆచార్య రత్న శ్రీమతి ఉషా రాఘవన్ మార్గదర్శకత్వంలో నీతి సంప్రదాయ భరతనాట్య అంశాలను ప్రదర్శిస్తూ, లయబద్ధత, భావప్రకటనతో కూడిన అభినయం, శాస్త్రీయ నృత్యంలోని కథన సంప్రదాయాలను సమర్థంగా ఆవిష్కరించింది.నీతి ఐదేళ్ల వయసులోనే భరతనాట్య అభ్యాసాన్ని ప్రారంభించింది. డల్లాస్‌లో జనని గోపాలకృష్ణన్ వద్ద ఆమె తొలి శిక్షణ పొందింది. అనంతరం హైదరాబాద్‌లో ఆకాంక్ష తడపత్రి వద్ద తన అభ్యాసాన్ని కొనసాగించింది. లండన్‌కు వెళ్లిన తర్వాత శ్రీమతి ఉషా రాఘవన్ వద్ద శిక్షణ పొందుతూ, వారి మార్గదర్శకత్వంలో అరంగేట్రానికి సన్నద్ధమైంది.ఈ కార్యక్రమానికి శ్రీమతి శృతి పాటిల్, ఐఐఎస్, శ్రీ కె.వి. రమణాచారి, ఐఏఎస్ (విరమణ) తదితర ప్రముఖులు హాజరై, భారతీయ శాస్త్రీయనృత్యంపైనీతిచూపిననిబద్ధతనుఅభినందించారు. సాంస్కృతిక రంగ ప్రముఖులు శ్రీ గిరీష్ ఎం., కుమారి హృతిక ఆనంది, సినీ నటుడు కేశవ్ దీపక్ కూడా ఈకార్యక్రమానికిహాజరయ్యారు.భరతనాట్యంతో పాటు నీతి లండన్‌లోని సిల్వియా యంగ్ థియేటర్ స్కూల్‌లో నటన, గానం, బ్యాలే, జాజ్, ట్యాప్ తదితర నృత్యరూపాలను అభ్యసిస్తోంది. ఆమె వాయిస్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. అవార్డు పొందిన బీబీసీ రేడియో నిర్మాణం మిస్ హ్యాపినెస్ అండ్ మిస్ ఫ్లవర్లో భాగమైంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని శ్రీలంక హైకమిషన్, యూకే పార్లమెంట్, హైదరాబాద్‌లోని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ వంటి ప్రతిష్ఠాత్మక వేదికలపై కూడా ఆమె నృత్య ప్రదర్శనలు ఇచ్చింది.నీతి సాధన, అంకితభావానికి ఈ అరంగేట్రం ఒక వేడుకగా నిలవడమే కాకుండా, ఆమె కళాత్మక ప్రయాణంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

## అంగన్వాడి భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు

### పేరుపల్లి గ్రామంలో సర్పంచ్ బానోత్ కృష్ణవేణి వీరభద్రం చేతుల మీదుగా స్థల హస్తాంతరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం, పేరుపల్లి : లోకల్ గైడ్, ఆగస్టు 3 : పేరుపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం--2కు నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు సోమవారం గ్రామ సర్పంచ్ బానోత్ కృష్ణవేణి వీరభద్రం చేతుల మీదుగా స్థలాన్ని అధికారికంగా అంగన్వాడి టీచర్ సుశీలకు అప్పగించారు.స్వర్గీయ పర్స సూర్యప్రకాశరావు--ఛాయాదేవి దంపతుల జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి విరాళంగా అందించిన స్థలంలో అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని నిర్ణయించగా, అందుకు సంబంధించిన స్థల కేటాయింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ కృష్ణవేణి వీరభద్రం మాట్లాడుతూ, చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సొంత భవనం నిర్మాణం పూర్తయితే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను అభినందిస్తూ, వారి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సూపర్వైజర్, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

## ఇంటికి వెళ్లే దారి అడ్డుకునే కుట్ర - కలెక్టర్‌కు ఫిర్యాదు. ఎన్నికలో పోటీ చేశారని రాజకీయ కక్ష సాధింపు చర్య.

### బిజెపి రాష్ట్ర నేత మాధగోని శ్రీనివాస్ గౌడ్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. నల్గొండ మండలం దొనకల్లు గ్రామంలో గత సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసి ఓడిన కొత్తపల్లి స్వాతి - వెంకటేష్ కుటుంబం ఇంటి ముందు ఉన్న 70 గజాల గ్రామ కంట భూమిలో మహిళ సంఘ భవన నిర్మాణం చేపట్టి, ఉద్దేశపూర్వకంగా ఇంటికి దారిని అడ్డుకుంటున్నారని బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం రోజున దొనకల్లు గ్రామానికి వెళ్లి అట్టి స్థలాన్ని సందర్శించి, పరిశీలించి అనంతరం జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేశారు. దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి జీవించే హక్కును కాలరాస్తూ, నివాస హక్కును భంగం కలిగిస్తూ రాజకీయ కక్ష సాధింపు తో మహిళా సంఘ భవన నిర్మాణానికి ఏర్పాటు చేయడం రాజకీయ దురుద్దేశమే అన్నారు.గ్రామంలో ఇతర ప్రాంతంలో అనుకూలమైన ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ విశాలమైన భవన నిర్మాణానికి భూమి ఉన్నప్పటికీ కేవలం ఎన్నికల్లో పోటీ చేశారని రాజకీయ కక్ష సాధింపుతో వారి ఇంటికి వెళ్లకుండా దానికి అడ్డంగా సంఘ భవనం నిర్మాణానికి ప్రయత్నం చేయడం రాజకీయ కక్ష సాధింపు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. దళితుల మధ్య విభేవిద్వేషాన్ని తనపై స్వల్ప మెజార్టీతో గెలిచిన సర్పంచ్ తో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే కు ట్ర అని తెలిపారు.ఈ విషయంలో నిష్పక్షపాత విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదగోని శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో పార్టీ నాయకులు, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. బిజెపి నుంచి ఎన్నికల్లో పోటీ చేసిన మా పార్టీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటే సహించమని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. రాజ్యాంగాన్ని తుంగలోకి తో కి సొంత రాజ్యాంగాన్ని సామ్రాజ్యాన్ని చేస్తామంటే చట్టపరంగా తగిన మూల్యాన్ని చెల్లిస్తామన్నారు. మా పార్టీ కార్యకర్తలు నాయకులు పైన చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడి రాజకీయ హింసలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎన్నికల్లో దళితుల ఓట్లతో అణ గారిన ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారి పైనే రాజకీయ కక్ష సాధింపులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షులు భోగరా అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ గాయం భూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొత్తపల్లి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మండల నాయకులు కొత్తపల్లి ప్రమోదు, చామకూరి మహేష్, ముత్యాల నాగరాజు గౌడు, వీరమల్ల స్వామి గౌడ్ ముత్యాల శంకర్ రెడ్డి రేగట్టే రుక్మా గౌడు బోమ్మిడి శ్రీకాంత్ మర్రి ఏడుకొండలు కొత్తపల్లి శివాజీ మేకల అనిల్ యాదవ్ పగిళ్ల వెంకన్న బడుపుల నగేష్ బూతు అధ్యక్షులు ముప్పిడి సైదులు యస నర్సిరెడ్డి పనస సురేష ఆవుల మధు గాలి శ్రీనివాస్ కిరణ్ కొత్తపల్లి తిరుమలేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని అలంపూరు లోనే కొనసాగించాలి...

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన... అలంపూరు అభివృద్ధి కమిటీ సభ్యులు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 03అలంపూరు పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి తరలించకుండా, యథావిధిగా పట్టణంలోనే కొనసాగించాలని అలంపూరు అభివృద్ధి కమిటీ నాయకులు, సభ్యులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు అలంపూరు మండల పరిధిలోని ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు ఎంతో సుదీర్ఘకాలంగా అలంపూరు పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యాలయాన్ని ఇక్కడి నుంచి తరలిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యాలయాన్ని ఇక్కడే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు

## విషాదంలోనూ మానవత్వాన్ని చాటిన అవయవదాతల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఘన సన్మానం

### జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా మానవత్వానికి నిలువెత్తు నివాళి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, అవయవదానం పట్ల సమాజంలో మరింత అవగాహన కల్పించి, మరణానంతరం కూడా అనేక మంది జీవితాలకు వెలుగునిచ్చిన అవయవదాతల కుటుంబాలను గౌరవించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ , లయన్స్ క్లబ్ నల్గొండ ఆధ్వర్యంలో, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హృద్యమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ముందుగా అవయవదాన ప్రతిజ్ఞ పత్రంపై సంతకం చేసి, అవయవదానం పట్ల తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు.అనంతరం అవయవదానం ద్వారా పలువురికి పునర్జన్మ ప్రసాదించిన తొమ్మిది మంది అవయవదాతల కుటుంబాలను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా రూపొందించిన “కృతజ్ఞతా పూర్వక” ప్రశంసా పత్రాలతో కూడిన ప్రత్యేకమైన ఫోటో ఫ్రేమ్ లను అందజేసి వారి సేవా త్యాగానికి గౌరవ వందనం అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత విషాద సమయంలో కూడా తమ ప్రియమైన కుటుంబ సభ్యుల అవయవాలను దానం చేయడానికి అంగీకరించిన ఈ కుటుంబాలు నిజమైన మానవతా మూర్తులని కొనియాడారు. తమ వ్యక్తిగత దుఃఖాన్ని అధిగమించి, తెలియని వ్యక్తుల జీవితాలను కాపాడేందుకు తీసుకున్న ఈ మహోన్నత నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.”అవయవదానం అనేది మరణానంతరం కూడా జీవితాలను నిలబెట్టే మహాదానం. ఒక అవయవదాత అనేక మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతారు. అలాంటి దాత కుటుంబాలను గౌరవించడం సమాజం యొక్క నైతిక బాధ్యత. వారి త్యాగం మరెందరికో అవయవదానానికి స్ఫూర్తిగా నిలుస్తుంది” అని కలెక్టర్ అన్నారు.అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వెంటనే సంబంధిత శాఖల అధికారులకు తెలియచేశారు. కుటుంబాలకు ధైర్యం చెబుతూ “ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ కుటుంబ సభ్యులు చేసిన ఈ మహోన్నత సేవను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది” అని భరోసా కల్పించారు. అలాగే భవిష్యత్తులో లయన్స్ క్లబ్ చేపట్టనున్న నేత్రదానం, అవయవదాన అవగాహన కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ జిల్లా గవర్నర్ కే.వి ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్ ఎర్రమాద, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ వి కుమార్, ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. హరనాథ్ కడిమి , కో-ఆర్డినేటర్ లు చిరునోముల చంద్రశేఖర్, కో-ఆర్డినేటర్ కోట సరిత, లయన్స్ సభ్యులు,అవయవదాతల కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ అరుదైన గౌరవం తమ జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిపోతుందని అవయవదాతల కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. తమ కుటుంబ సభ్యుల త్యాగానికి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, లయన్స్ క్లబ్ వారు ఇచ్చిన గౌరవం తమకు గొప్ప ఆత్మస్థైర్యాన్ని కలిగించిందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ కి, లయన్స్ సంస్థకు , కార్యక్రమ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలి. అధికారులు తప్పిదంతో ఆగిన రైతు భరోసాను చెల్లించాలి.

### జి.వెంకట్రాంరెడ్డి ధర్మరాజ్, గోపాల్ రెడ్డి, నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు




నారాయణపేట ఆగస్టు 3:మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం కొరకై సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించాలని ఆర్డీవో కార్యా లయం ముందు సోమవా రం భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్నాకు హాజరైన రైతులను ఉద్దేశించి జీ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఊట్కూరు పేరుపల్ల రిజర్వాయర్ల పరిధిలోని రైతులకు పరిహారం ఇవ్వడం ఆలస్యం అవుతుందన్నారు. నిధులు ఉన్నప్పటికిని గత నెల రోజులకు పైగా అధికారులు తరచూ వాయిదాలు చెబుతూ రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రధానంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈ నిర్లక్ష్యం జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని విడాలన్నారు. నిర్వాసితులకు భూములపరిహారం సమస్య తో పాటు, కోల్పోయిన ఇతర ఆస్తులు బోరుబావులు మోటార్లు పైపులైన్లు భారీ వృక్షాలు, పామాయిల్ తోటల రైతులకు పరిహారం అందలేదని, అలాగే పరిహా రం పొందిన భూమి కంటే కాంట్రాక్టర్లు అదనంగా భూముల్ని వాడుకొని పంట లకు నష్టం కలిగిస్తున్నారని మట్టి కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా భూమి కోల్పోయిన మొత్తం సర్వే నంబర్ను హోల్డ్ లో పెట్టి రైతు భరోసా రాకుండా నష్టం కలిగించిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మెమొరండం స్వీకరిస్తూ వారం రోజుల్లో పూర్తిగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బి బలరాం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, దామరగిద్ద మండలం మాజీ ఉపాధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంఘం నాయకులు నర్సప్ప, కృష్ణయ్య,నరసింహులు,సాయి బన్న, నిడుగుర్తి,లక్ష్మీ పల్లి,బాపూర్,ఊట్కూరు,గడి ముస్కంపల్లి, రైతులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి ప్రజలవద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ తర్వాత ఎప్పటిలాగే జిల్లా అధికారులతో వివిధ అంశాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వీటి పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అంతేకాక ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు,మండల, డివిజన్ స్థాయిలలో నిర్వహించే ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులపై కూడా దృష్టి సారించి పరిష్కారం చేయాలని ఆదేశించారు.మండలాల ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, ఇతర ప్రభుత్వ సంస్థలు తనిఖీ చేసిన అనంతరం నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని, కొంతమంది అధికారులు నివేదికలు సమర్పించడం లేదని, ఇకపై తప్పనిసరిగా ప్రతి ఒక్కరు నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథి సందేశానికి ఇప్పటినుండే ఆయా శాఖల అధికారులు నోట్స్ ను తయారుచేసి ఈ నెల 7 లోగా సిపిఓ కు అందజేయాలన్నారు.రేపటినుండి పాఠశాల విద్యార్థులకు బ్లూ యూనిఫామ్ స్టిచ్చింగ్ మొదలు పెట్టాలని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన యూనిఫాంను మండలాలలో వెంటనే హ్యాండ్ఓవర్ చేసుకోవాలని ఆదేశించారు. దిన పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు జిల్లా అధికారులందరు స్పందించి వివరణలు ఇవ్వాలని,నివేదికలు తనకు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 81, ఇతర అధికారులకు 57 ఫిర్యాదులు, మొత్తం 138 వచ్చాయి. రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## సాయిబాబా నగర్‌లో సబ్‌స్టేషన్‌పై స్థానికుల్లో ఆందోళన

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర అభ్యంతరం – ప్రత్యామ్నాయ స్థలం చూడాలని విద్యుత్ శాఖకు విజ్ఞప్తి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 03:-జనావాసాల మధ్యలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ అంశంపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రంగంలోకి దిగి, సదరు నిర్ణయాన్ని విరమించుకోవాలని విద్యుత్ శాఖను డిమాండ్ చేశారు.స్థానికుల అభ్యంతరాలు ఉన్నతాధికారుల దృష్టికిసాయిబాబా నగర్ ప్రాంతంలో నివాసాలకు అత్యంత సమీపంలో సబ్‌స్టేషన్ నిర్మించాలన్న ప్రతిపాదనపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి, ప్రజల అభిప్రాయాలను నేరుగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాల మధ్య ఇలాంటి భారీ విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టడం వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన అధికారులకు వివరించారు.శబ్దం, వైబ్రేషన్ సమస్యలపై ఆందోళనసబ్‌స్టేషన్ ఏర్పాటైతే నిరంతరం వెలువడే శబ్దం, వైబ్రేషన్ వంటి సమస్యలు స్థానికుల నిత్యజీవితంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిపై దీని ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రత్యామ్నాయ స్థలం పరిశీలించాలని సూచనప్రజల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సబ్‌స్టేషన్ నిర్మాణానికి జనావాసాలకు దూరంగా ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే విద్యుత్ శాఖను కోరారు. అభివృద్ధి పనులను వ్యతిరేకించడం తన ఉద్దేశం కాదని, అయితే ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజల పక్షాన నిలుస్తామని స్పష్టీకరణఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమానికి విరుద్ధమైన ఎలాంటి నిర్ణయాలనైనా తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. స్థానికుల మనోభావాలను గౌరవించి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ అంశంపై త్వరలో అధికారులతో మరోసారి చర్చలు జరిపి, తుది నిర్ణయం తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## పని పూర్తి... జీతాలు శూన్యం..! కంప్యూటర్ ఆపరేటర్ల గోడు

**ఐదు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు -- పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి కారేపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయం**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి), ఆగస్టు 3: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీవో)లో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు గత ఐదు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల రోజువారీ పరిపాలనా వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నప్పటికీ, తమకు జీతాలు చెల్లించకపోవడం పట్ల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్యాలయాల్లో అప్పగించిన పనులను ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేస్తున్నప్పటికీ, నెలల తరబడి వేతనాలు నిలిపివేయడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని కంప్యూటర్ ఆపరేటర్లు తెలిపారు. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, నిత్యావసర ఖర్చులు, వైద్య అవసరాలు తీర్చేందుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లిస్తుండగా, ప్రభుత్వ సేవల్లో భాగమైన తమకు మాత్రం ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడం న్యాయం కాదని ప్రశ్నించారు. "పని మాత్రం పూర్తి స్థాయిలో చేయించుకుంటున్నారు... జీతాలు మాత్రం ఇవ్వడం లేదు. మా శ్రమకు గుర్తింపు లేదా?" అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను విడుదల చేయాలని, ఇకపై ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్లు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల పనితీరుకు వెన్నెముకగా నిలుస్తున్న తమ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం బి పుంజనూరు ఆంజనే యులు



నారాయణపేట ఆగస్టు 3: ప్రజా ,కార్మిక ,రైతు వ్యతి రేక విధానాలను అనుస రిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైల్ బరో కార్యక్రమాన్ని క్విట్ ఇండియా స్ఫూర్తితో నారాయణపేట జిల్లా కేంద్రంలో కూడా విజయ వంతం చేద్దామని తెలంగా ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూరు ఆంజనేయు లు సిఐటియు జిల్లా అధ్యక్షులు సి ఆర్ గోవింద్ రాజ్ సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ తెలంగాణ రైతు సంఘం జిల్లానాయకులు వెంకట య్య పిలుపునిచ్చారు.సోమవారం మాగనూరు మండల కేంద్రంలో భగత్ సింగ్ చౌరస్తాలో కరపత్రం రిలీజ్ చేశారు. మాగనూరు మండల కేంద్రంలో వారు ప్రసంగించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల విధానాలను అవలంబిస్తుందని విమ ర్శించారు.ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతం త్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నార న్నారు.అందుకే నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడుదా రులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీ లు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాటం చేయా లని పిలుపుని చ్చారు .కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ గ్రామ గ్రామాన సభలు, సమావే శాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005 లో మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి గ్యారెం టీ చట్టం రూపొందింది దీని ప్రకారం వ్యవసాయ కార్మికు లకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలి అయితే ఈ చట్టాన్ని వి బి జి రాంజీ గా మార్పు చేయడమే కాక రాష్ట్రాల వాటా 40 శాతం నిధులు భరించాలని నిర్ణయించడం సరికాదన్నారు.అంతోదయ కార్డు ద్వారా నిరుపేదలకు అందిస్తున్న బియ్యం కోట తగ్గించడం దారణమ న్నారు.నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. కార్మికులను యజమాని ముందు బాని సలా నిలబెట్టే కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశభక్తి ముసుగులో దేశాన్ని మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు ధార దత్తం చేస్తుందని, స్వదేశీ ముసుగులో విదేశీ అమెరి కన్ బ్రిటన్ యూనియన్ న్యూజిలాండ్, లాంటి దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అశోక్, సిఐటియు నాయకులు ఎస్. ఆంజనేయులు, నరసింహ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారించాలి మున్సిపల్ అధికారులకు బీజేపీ వినతి




నారాయణపేట ఆగస్టు 3:నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధి లో రోజురోజుకు తీవ్రమవు తున్న వీధి కుక్కల సమస్య ను వెంటనే పరిష్కరించా లని కోరుతూ సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ కు బిజెపి నాయ కులు వినతిపత్రం సమర్పిం చారు.గత నెల 29వ తేదీన పదిమందికి పైగా ప్రజలు వీధి కుక్కల దాడికి గుర య్యారు. వారిలో కొందరు నారాయణపేట జిల్లా ఆసు పత్రిలో, మరికొందరు మహ బూబ్‌నగర్ ఆసుపత్రిలో, ఒకరు రాయచూర్ ఆసు పత్రిలో చికిత్స పొందగా, మరికొందరు స్థానికంగా చికిత్స చేయించుకున్నారని తెలిపారు.ఈ ఘటన జరి గిన రోజే మున్సిపల్ కమిష నర్ కు ఫోన్ ద్వారా సమా చారం అందించగా, కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి నిర్ణయం తీసుకుం టామని తెలిపారన్నారు. మరుసటి రోజు ప్రత్యక్షంగా కలిసి విద్యార్థులపై కూడా వీధి కుక్కలు దాడి చేసే ప్రయత్నాలు జరుగుతున్నా యని వివరించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు చేపట్టలేదనీ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిరోజూ ప్రజలు, మహిళలు, చిన్నా రులు, విద్యార్థులు వీధి కుక్కల బారిన పడుతు న్నారని, కౌన్సిల్ సమావేశం పేరుతో సమస్యను వాయి దా వేయడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడు తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంద ర్భంగా ఉదయం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లనున్న నేపథ్యంలో ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.వీలైనంత త్వరగా వీధి కుక్కలను సురక్షిత ప్రదేశాలకు తరలించి, వాటికి అవసరమైన వైద్య చికిత్స అందించి, ప్రజలకు భరోసా కల్పించేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.లేనిపక్షంలో ప్రజల తరపున బీజేపీ మక్తల్ శాఖ టీం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని, ఆ పరిస్థితికి పూర్తి బాధ్యత మున్సిపల్ యంత్రాంగాని దేనని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోకౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, పీకే నరసింహ, తప్ప కృష్ణ.బీజేపీ నాయకులు, కార్య కర్తలు: బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బి. భరత్, బ్యాటరీ రాజు, మహేష్ సాగర్, శ్రీకాంత్, మంజునా థ్, ఆంజనేయులు, నవీన్, జావిద్, అశోక్, గోవిందు, భీమేష్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది హత్యకు నిరసనగా కోర్టు వీధుల బహిష్కరణ

నారాయణపేట ఆగస్టు 3:కొల్లాపూర్ బార్ అసోసి యేషన్ లో ఉన్న న్యాయ వాది బి.మల్లయ్య ను హత్య చేయడాన్ని నిరసి స్తూ సోమవారం నారాయ ణపేట జిల్లా లోని అన్ని కోర్టులో న్యాయవా దులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నారాయణ పేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ కార్యదర్శి చెన్నా రెడ్డి మాట్లాడుతూ హత్య ను తీవ్రంగా ఖండించా రు.రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకు వచ్చిన ఫలితం లేకుండా పోయిం దనీఅన్నారు.న్యాయవాదుల పరిరక్షణ కోసం చట్టాన్ని పటిష్టంగా అమలు చేయా లని కోరారు.ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నా రు.

# కంచె చేను మేస్తే... కౌన్సిలర్ అక్రమ నిర్మాణా న్ని అడ్డుకోండి



నారాయణపేట ఆగస్టు 3:నారాయణపేట మున్సిపాలిటీలో కంచె చేను మేస్తోంది.అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన మున్సిపల్ పాలక వర్గ సభ్యుడు ప్రస్తుత కౌన్సిలర్ రాజేష్ ఘాట్,ఆయన సోదరుడు మురళి మున్సిపాలిటీ స్థలాన్ని ఆక్రమించుకుని అక్రమ నిర్మాణం చేస్తున్నాడు.ఈ విషయంపై చంద్రకాంత్ చామకూర మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. లైన్ వాడలోని తన ఇంటి నెంబర్ 4బి 11బి69 ముందు కౌన్సిలర్ రాజేష్ ఘాట్,సోదరుడు మురళి అక్రమంగా గోడ నిర్మిస్తున్నారని పేర్కొన్నారు.గత 70 ఏళ్ల నుంచి అక్కడ ఎలాంటి నిర్మాణం లేదని ఇప్పుడు కౌన్సిలర్ అధికార బలంతో అక్రమ నిర్మాణం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నారని తెలిపారు.ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 3: ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరే ట్ లోని ప్రజావాణి సమావే శ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదు లు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్క రించాలని కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

# ఆయుధాల వినియోగంపై పట్టు సాధించాలి

ఆర్ఐ విజయ్ భాస్కర్



నారాయణపేట ఆగస్టు 3:ఆయుధాల వినియోగంపై పోలీసులు పట్టు సాధించా లని ఆర్ ఐ విజయ్ భాస్కర్ అన్నారు.జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం, శారీరక దారుఢ్యాన్ని మెరుగుపర చడం, ఆయుధాల విని యోగంలో మరింత ప్రావీ ణ్యం సాధించడం లక్ష్యంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆర్ ఐ విజయ్ భాస్కర్ మాట్లా డుతూ పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయు తమైనదని, ప్రతి పోలీసు సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటిక ప్పుడుమెరుగుపరుచుకుంటూ ఆధునిక పోలీసింగ్‌కు అనుగుణంగా పనిచేయా లని సూచించారు. విధి నిర్వహణలో ఆత్మవిశ్వాసం తో పాటు ఆయుధాల విని యోగంపై పూర్తి అవగాహ న, నైపుణ్యం కలిగి ఉండ డం అత్యంత అవసరమ న్నారు.ప్రతి పోలీసు సిబ్బం ది శారీరకంగా, మానసి కంగా దృఢంగా ఉండేందు కు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, పరేడ్, డ్రిల్, ఫైరింగ్, వెపన్ హ్యాండ్లింగ్ వంటి అంశాల్లో నిరంతరం సాధన చేయాల ని తెలిపారు. శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు.పోలీసు శాఖ లో క్రమశిక్షణ, సమయపా లన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతోమర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించవచ్చని అన్నారు.అంతేకాకుండా, చట్టాలపై అవగాహన, ఆధునిక దర్యాప్తు విధా నాలు, ప్రజా సంబంధాల మెరుగుదల, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా ప్రతి పోలీసు సిబ్బంది పెంపొం దించుకోవాలని సూచిం చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణ లో సమర్థవంతంగా అమ లు చేసి ప్రజలకు నాణ్యమై న, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ హెడ్ కానిస్టేబుల్ రాములు పోలీ సు సిబ్బందికి డ్రిల్, వెపన్ హ్యాండ్లింగ్, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం తదితర అంశాలపై శిక్షణ అందించా రు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఐ శ్వేత, శిరీష, ట్రైనర్ హెడ్ కానిస్టేబుల్ రాములు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి అన్ని సంఘాల సన్నాహ సమీక్ష సమావేశం



ములుగు జిల్లా మంగపేట (లోకల్ గైడ్ ) మంగపేట మండలం తహసిల్దార్ ఆవరణలో అన్ని ఆదివాసి సంఘాల సన్నాహ సమీక్ష సమావేశం జరపడం జరిగింది ఈ సమావేశంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా మంగపేట మండలంలో భారీ ఎత్తున ఆదివాసి ప్రపంచ దినోత్సవం జరుపుకోవాలని ఆదివాసి అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది ఈ సన్నాహ సమీక్ష సమావేశంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి మంగపేట మండలంలో జరిగే ఆదివాసి ప్రపంచ దినోత్సవనాకి ఆదివాసీ ఊరు ఊరు గ్రామ గ్రామాలు గూడెం గూడెంలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడం అన్ని ఆదివాసి సంఘాలు కోరడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర. జిల్లా మీడియా కన్వీనర్ ఎట్టి సారయ్య దొర. ఆదివాసి ఉద్యోగుల సంఘం గొప్ప సమ్మారావు. అధ్యక్షులు కొండా చెంచయ్య.ఆదివాసీ మన్య సీమ పరిరక్షణ సమితి డోలి దెబ్బ మండల అధ్యక్షులు తాటి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు గొప్ప చంద్రం. తోలెం సౌమ్య. ఇర్ప అరుణ. ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కుర్సం రమేష్. జిల్లా ప్రచార కార్యదర్శి సోయం ఈశ్వరయ్య. డివిజన్ అధ్యక్షులు పోదెం నాగేశ్వర్ రావు. మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తోలెం రామకృష్ణ. కొప్పుల నవీన్. బోడెబోయిన శ్రీనివాస్ తదితరులు పాలొగొన్నారు

# నకిలీ ధ్రువపత్రాలు సృష్టించే గ్యాంగ్ ముఠా అరెస్ట్.

**నకిలీ జనన, మరణ, వివాహ ధ్రువపత్రాలు, ఆధార్, ఓటర్, పాన్ కార్డులు సృష్టించిన ముఠా**

**ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో ఆరుగురిపై కేసు, ఐదుగురు అరెస్ట్.**

**కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఫింగర్‌ప్రింట్ స్కానర్, కెమెరాలు, మొబైల్ ఫోన్లు సహా ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనంనకిలీ రబ్బర్ స్టాంపు, నకిలీ ఓటర్ ఐడి కార్డులు, నకిలీ బర్త్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికెట్లు స్వాధీనం. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 3: ఆదిలాబాద్ జిల్లా ఇచోడ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ రికార్డులను నకిలీగా సృష్టించి ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను తెలియజేశారు. వివరాలనుగుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి మహ్మద్ లుక్మాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులు గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి పేరుతో నకిలీ రబ్బర్ స్టాంపు తయారు చేసి, ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసి జనన, మరణ, వివాహ ధ్రువపత్రాలు, ఇంటి పన్ను ధ్రువపత్రాలు తదితర గ్రామపంచాయతీ పత్రాలను కంప్యూటర్ల ద్వారా తయారు చేసినట్లు గుర్తించారు.ఈ నకిలీ పత్రాల ఆధారంగా ఆధార్ సంబంధిత పత్రాలు, ఓటర్ గుర్తింపు కార్డులు, పాన్ కార్డులు తయారు చేసి అనర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా చేసి తెలంగాణ ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు నేరాన్ని చేస్తూ, మిగతా నిందితుల పాత్రను వెల్లడించడంతో వారి వద్ద నుంచి ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ సీపీయూలు, మానిటర్లు, ప్రింటర్లు, హార్డ్‌డిస్క్‌లు, మొబైల్ ఫోన్లు, సుప్రీమా రియల్‌స్కాన్–జీ10 ఫింగర్‌ప్రింట్ స్కానర్, సిఎంఐ టెక్ కెమెరా, లాజిటెక్ వెబ్ కెమెరా తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపించి వాటిలోని డిజిటల్ ఆధారాలను సేకరించనున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు ఇప్పటివరకు ఎంతమంది పేర్లతో నకిలీ పత్రాలు రూపొందించారు, ఎవరెవరు వాటిని ఉపయోగించారు, మరెవరైనా ఈ కుట్రలో భాగస్వాములుగా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం:



అదిలాబాదు లోకల్ గైడ్ ఆగస్టు 3: మాజీ మంత్రి జోగు రామన్నబేల మండలంలో వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ మంత్రిఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని బెదోడ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన పంటలను మాజీ మంత్రి జోగు రామన్న సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ, బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా కూడా దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి ఏడాది అతివృష్టి కారణంగా పెన్‌గంగా పరీవాహక ప్రాంతంలో 20 వేల ఎకరాలకు పైగా పంటలు దెబ్బతింటున్నా ప్రభుత్వం రైతుల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు.గత మూడు నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పంటలు పూర్తిగా నీటమునిగి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే బాధిత రైతులను పరామర్శించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటివరకు నష్టపోయిన పంటలపై కేంద్ర బృందాలు సర్వేలు నిర్వహించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంట నష్టపరిహారంగా ఎకరాకు రూ.10 వేల చొప్పున అందించగా, ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, నేడు ఆ హామీని నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అలాగే రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం భరిస్తుందని ఎన్నికల ముందు ప్రకటించి, ఇప్పుడు అదే రైతులను మోసం చేయడం జరిగిందన్నారు.నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రౌతు మనోహర్, ప్రమోద్ రెడ్డి, సతీష్ పవార్, గంభీర్, దేవన్న, విప్పిన్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వ కుట్ర... ఆధ్వర్యంలో రాస్తారోకో



పెద్దపల్లి, ఆగష్టు,, 3:(లోకల్ గైడ్ )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ాబీవీపీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మారం సందీప్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 12000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి బాలికల జూనియర్ కళాశాల భవనం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మారం సందీప్, ాఖీా రాష్ట్ర కన్వీనర్ ఓమేష్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర కార్యదర్శి అరవింద్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, నాయకులు సిద్ధార్థ, శివ, దినేష్, కార్తీక్, శైలజ, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి హై స్కూల్లో వైభవంగా బోనాల సంబరాలు



పెద్దపల్లి , ఆగస్ట్ 03:(లోకల్ గైడ్ )పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్లో ఉన్న గీతాంజలి హైస్కూల్లో తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన మహంకాళి అమ్మవారికి కృతజ్ఞతాభావంతో పాటు ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని కోరుతూ నిర్వహించే ఈ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో బోనం తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. వేడుకల్లో విద్యార్థులు మహంకాళి అమ్మవారి, పోతరాజు వేషధారణలో అలరించి అందరి ప్రశంసలు పొందారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ శ్రీమతి రేపాల రజిత, అకాడమిక్ డైరెక్టర్ శ్రీ రేపాల రోహిత్ సతీమణి శ్రీమతి రేపాల వర్షా, ప్రిన్సిపాల్ రాజ్కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు కలిసి డప్పు చప్పుళ్ల నడుమ పాఠశాల నుంచి స్థానిక శాంతినగర్ హనుమాన్ దేవాలయం వరకు బోనాల ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమ అభిమానాన్ని చాటిచెప్పారు. విద్యార్థుల్లో మన పండుగలు, సంస్కృతి, ఆచారాల పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

## భాగ్యనగర్ తండా విద్యాభివృద్ధికి యువజన సమైక్య పిలుపు

ఖమ్మం జిల్లా 25వ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి -- హైస్కూల్ ఏర్పాటు కోసం ఉద్యమానికి ప్రజల సహకారం కోరిన నాయకులు



ఖమ్మం జిల్లా, సింగరేణి (కారేపల్లి) : లోకల్ గైడ్, ఆగస్టు 3 : మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలో విద్యాభివృద్ధి, యువత సమస్యల పరిష్కారం లక్ష్యంగా అఖిల భారత యువజన సమైక్యం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం, ఆగస్టు 21న ఉదయం 10 గంటలకు చింతకాని మండలం కొదుమూరు గ్రామంలోని జ్యోతి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న ఖమ్మం జిల్లా 25వ మహాసభలకు విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.నాయకులు మాట్లాడుతూ దేశంలో శాస్త్రీయ సామ్యవాద వ్యవస్థ స్థాపనే లక్ష్యంగా 1959 మే 3న అఖిల భారత యువజన సమైక్యం ఏర్పాటైందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలనే డిమాండ్తో పోరాడి సాధించిన ఘనత ఈ ఉద్యమానిదేనని పేర్కొన్నారు. గత అనేక దశాబ్దాలుగా యువతకు ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తూ వస్తోందని తెలిపారు.ముఖ్యంగా భాగ్యనగర్ తండాలో ప్రాథమిక విద్య అనంతరం ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామంలోనే ఉన్నత పాఠశాల ఏర్పాటు కోసం అఖిల భారత యువజన సమైక్యం, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో కృషి చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ ఉద్యమానికి గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని, అలాగే జిల్లా మహాసభల నిర్వహణకు ఆర్థికంగా, నైతికంగా సహకరించాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. జిల్లా మహాసభలు యువత సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించే వేదికగా నిలవనున్నాయని వారు పేర్కొన్నారు.

## అథ్లెటిక్స్లో ఐపీఎస్ విద్యార్థుల సత్తా రాష్ట్ర స్థాయికి ఏడుగురు ఎంపిక



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (లోకల్ గైడ్ తెలంగాణ) పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.అండర్-6 బాలబాలికల విభాగంలో రేష్మిక, ఆరుహీ, మోహన్ రావు, అండర్-8 బాలుర విభాగంలో శివాన్ష్, అండర్-10 బాలుర విభాగంలో శ్రేయన్ గౌడ్, సూర్య నంద, దేవాన్ష్ తమ తమ ఈవెంట్లలో మెడల్స్ సాధించి ఈనెల 7న హనుమకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందనలు తెలియజేస్తూ,భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ అందించిన పీఈటీలు సత్యం, సతీష్, జ్యోతిలను ప్రత్యేకంగాఅభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## జిఎం పిఎస్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి: మద్దెపురం రాజు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03, (లోకల్ గైడ్): మల్కాజ్ గిరి చెంగిచెర్లలో ఆగష్టు 22,23,24 తేదీలలో జరగనున్న గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం జి ఎం పి ఎస్ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా జి ఎం పి ఎస్ అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.సోమవారం చౌటుప్పల్ పట్టణంలో జి ఎం పి ఎస్ రెవిన్యూ డివిజన్ స్థాయి ప్రాంతీయ సమావేశం కొండె శ్రీశైలం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ గొర్రెలు,మేకల పెంపకం దారులు తరతరాలుగా వృత్తి చేసుకుంటూ సమాజానికి పోషకాహారం అందిస్తున్నా,సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు.గత 30 సంవత్సరాలుగా జి ఎం పి ఎస్ గొర్రెల కాపరులను చైతన్యపరుస్తూ వారి హక్కుల కోసం పోరాడి అనేక ఫలితాలు సాధించిందని తెలిపారు.యాదాద్రి జిల్లాలో గొర్రెల కాపరులను ఐక్యం చేసి,రోడ్లపై జీవాలతో రాస్తారోకో చేసి,భూస్వాములు,పెత్తందారులను ఎదిరించి గొర్రెలు,మేకలకు ఉచితంగా మేత మేపుకునేలా 1016,559,64 జీవోలను తీసుకురావడంలో జి ఎం పి ఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకుని ఉమ్మడి రాష్ట్రంలోనూ నేటి తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక ఉద్యమాలు నడుపుతుంది.జీవాలకు మందులు,పశువుల డాక్టర్లను,మేత భూములను,తుమ్మ చెట్లపై హక్కులను,ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియో,సబ్సిడీ రుణాలు సాధించాము.భవిష్యత్తులో అనేక ఉద్యమాలు చేసి సాధించాల్సిన అవసరం ఉంది.దానికోసం గొర్రెల కాపర్లు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నగదు బదిలీతో గొర్రెల పంపిణీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నా అమలు చేయడం లేదు.ఈ ప్రభుత్వం వెంటనే అమలు చేయకపోతే జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నేపథ్యంలోనే జి.ఎం.పిఎస్ రాష్ట్ర సభలను చెంగిచెర్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మహాసభలో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు రూపొందిస్తామని తెలిపారు.ఈ మహాసభలకు గొల్ల,కురుమలు,విద్యావంతులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మా,సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,ఉపాధ్యక్షులు నారి వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యులు భీమనబోయిన బాలరాజు,జెనిగల యాదయ్య,గాజుల అంజయ్య,నారి మల్లేశం,బుగ్గ లక్ష్మయ్య,గడగోటి జంగయ్య,అరిగె బీరప్ప, బెడిద రమేష్,మల్లేష్ పాల్గొన్నారు.

## మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడి తండ్రికి ఆర్థిక చేయూత కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు




ములుగు జిల్లా మంగపేట (లోకల్ గైడ్ )మంగపేట మండలం చెరుపల్లి గ్రామంలో మంగపేట మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఏంపెల్లి వీరస్వామి తండ్రి ఏంపెల్లి పెద్ద సమ్మయ్య పక్షవాతంతో అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.7,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రజలకు కష్టసుఖాల్లో అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని పేర్కొన్నారు.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడటమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని,అవసరమైన ప్రతి కుటుంబానికి పార్టీ నాయకులు అండగా ఉంటారని స్పష్టం చేశారు ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్,భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్ బాబు,జిల్లా ఆర్టీఐ ఒ హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి,తుడి భగవాన్ రెడ్డి,ఏటూరునాగారం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ బోడ బౌరయ్య,మండల నాయకులు బసరికారి హరికృష్ణ, శానం సత్యనారాయణ,మైప లాలయ్య,గుండు నర్సయ్య,ఏంపెల్లి వీరస్వామి,బొంబోతుల మురళి,గోనె నాగేశ్,చిన్నపెల్లి నరసింహారావు,ఆక సతీష్,యగ్గడి అర్జున్,గోమాసు నరసింహారావు,దాసరి ఎల్లయ్య,మండల మీడియా ఇంచార్జ్ బసారికారి నాగార్జున్,చిటమట రాజశేఖర్,బోడ రామచంద్రం,దాసరి బుజ్జి,గుల్లగట్టు విజయ రామారావు, ఎంపెళ్ళి లాలయ్య,గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి కొరత ఉండొద్దని దృష్టి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ పట్టణంలో 8వ వార్డులో ని ప్రజలకు త్రాగునీటి కొరత ఉండొద్దని దృష్టిలో పెట్టుకొని 2 హ్యాండ్ బోర్లు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, పాలకవర్గంతో ఘనంగా హ్యాండ్ బోర్లు ప్రారంభించడం



జరిగినది. ఈ కార్యక్రమంలో కమీషనర్ టీ.రమేష్ స్థానిక కౌన్సిలర్ చింతల రాజు,గాజుల రాజమల్లు, ఊట్ల వర ప్రదీప్, ఈర్ల శేఖర్, కూమర్, తౌర్రి కొండా ప్రభాకర్,కల్వాలా శంకరయ్య, అమెరిశెట్టి రాకేష్, సిద్ద తిరుపతి, గాదాసు రవీందర్, చిలుక రాజేశం, వార్డు నాయకులు, మహిళలువార్డు ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్తవ్యం నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్ర స్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలి.

ఎం ఎస్ పి జిల్లా మాజీ అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ.

ఎమ్మార్పీఎస్ నల్లగొండ మండల నూతన అధ్యక్షుడిగా దున్న శివకుమార్ మాదిగ

,ప్రధాన కార్యదర్శిగా కాసర్ల శివ శంకర్ మాదిగ, అధికార ప్రతినిధిగా చింత సైదులు మాదిగ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతిదీ లోకల్ గైడ్.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురంహకారం కుల వివక్షత సాఫీక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలని ఎంఎస్పి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక పి ఆర్ టి యు భవన్లో నల్గొండ మండల ఇన్చార్జ్ బొజ్జ దేవయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ హాజరైలిమాట్లాడుతూ షెడ్యూలు కులాల రిజర్వేషన్లు సాధించిన అనంతరం జాతీయస్థాయిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం జరిగే ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం నల్లగొండ మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నల్లగొండ మండల అధ్యక్షులుగా:- దున్న శివ కుమార్, ప్రధాన కార్యదర్శిగా:-కాసార్ల శివశంకర్ మాదిగ,అధికార ప్రతినిధిగా : చింత సైదులు,ఉపాధ్యక్షులు :- 1) చింత ఇంద్రకుమార్, బీపంగి సందీప్, బచ్చలకూరి శ్రీను.కార్యదర్శులు:- 1) తీగల నాగరాజు, ఈసారం ప్రవీణ్, కందుకూరి నగేష్. పోతపాక లింగయ్య.సంయుక్త కార్యదర్శి :- 1) ఇంజమూరి వినయ్ మాదిగ ప్రచార కార్యదర్శి:- బొజ్జ సందీప్ మాదిగ.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తీగల ఇంద్ర కుమార్, మంద సైదులు మాదిగ, బీపంగి చంటి, దీపంగి సైదులు, బీపంగి పెద్దలు యాదయ్య, దాసరి సత్తయ్య, పాలడుగు శ్రీను, మామిడి కృష్ణ, బకరం జగన్, పులిగిల్ల కృష్ణ, విసరం శ్రవణ్, ఈసరం కృష్ణ దున్న పవన్, కొత్తపల్లి నాగరాజు, చింత రాములు, సర్పంచ్ సైదులు, వినయ్, ప్రసాదు, ప్రశాంతు నల్లగొండ మండలంలో అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పొలంలో నాట్లు వేస్తూ.. విద్యార్థులకు వ్యవసాయ పాఠాలు....

- విద్యార్థులతో కలిసి రైతును సన్మానించిన ఉపాధ్యాయుడు. కాపుల విజయ్



- ములుగు జిల్లా వెంకటాపురం( లోకల్ గైడ్)- ములుగు జిల్లా వెంకటాపురం మండలం, మరికాల కొత్తూరు గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో : నేటి తరం విద్యార్థులకు వ్యవసాయం విలువ, రైతు కష్టం, ప్రకృతితో అనుబంధం గురించి ప్రత్యక్షంగా తెలియజేయాలనే లక్ష్యంతో మరికాల కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కాపుల విజయ్ సార్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.- పాఠశాల విద్యార్థులను సమీపంలోని వరి పొలానికి తీసుకెళ్లి, రైతుల సహకారంతో స్వయంగా వరి నాట్లు వేయించారు. ఈ సందర్భంగా వరి సాగు విధానం, నారు పెంచడం, పొలం సిద్ధం చేయడం, నాట్లు వేయడం, పంట సంరక్షణ, నీటి నిర్వహణ, పంట కోత వరకు జరిగే ప్రతి దశను విద్యార్థులకు సులభంగా వివరించారు.- విద్యార్థులు బురదలోకి దిగి ఉత్సాహంగా నాట్లు వేస్తూ రైతు శ్రమను ప్రత్యక్షంగా అనుభవించారు. పాఠ్యపుస్తకాల్లో చదివే అంశాలను క్షేత్రస్థాయిలో చూపించడం వల్ల విద్యార్థులకు వ్యవసాయం పట్ల ఆసక్తి పెరగడంతో పాటు, అన్నదాత పట్ల గౌరవభావం కూడా పెరిగింది.- ఈ సందర్భంగా కాపుల విజయ్ సార్ మాట్లాడుతూ, “దేశానికి అన్నం పెట్టే రైతు గొప్పతనాన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకు తెలియజేయాలి. విద్యతో పాటు జీవిత నైపుణ్యాలు, ప్రకృతి పట్ల ప్రేమ, వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడం కూడా పాఠశాలల బాధ్యత” అని అన్నారు.- గ్రామస్థులు, రైతులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఇటువంటి అనుభవాత్మక బోధన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల చైతన్యం, శ్రమకు గౌరవం, ప్రకృతి పరిరక్షణపై బాధ్యత పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచిందని కొనియాడారు.

## రామప్ప శిల్ప సంపద అద్భుతం... - ఒరిస్సా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. డా. కేజీ చత్రత్ ...



ములుగు జిల్లా-వెంకటాపూర్. (లోకల్ గైడ్ ) ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట లొ ప్రపంచ ప్రసిద్ధి చెందిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సోమవారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి - దా. కేజీ ఛత్రత్ సందర్శించారు. ఆలయ అర్చకులు. హరీష్ శర్మ . ఉమా శంకర్. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ద్వారా రామప్ప చరిత్ర శిల్ప సంపదను అడిగి తెలుసుకున్నారు. కాకతీయుల శిల్ప సంపద అద్భుతంగా ఉందని ఆయన కొనియాడారు. వీరి వెంట టూరిస్ట్ పోలీస్ దశరథ్ ఉన్నారు..

## కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కోసం కంది శ్రీనివాస్ రెడ్డి భారీ విరాళం.....

కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కోసం కంది శ్రీనివాస రెడ్డి భారీ విరాళం

5 లక్షల 51వేల చెక్కును అందించిన అసెంబ్లీ ఇంచార్జి

ధన్యవాదాలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 3 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు కోసం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి 5 లక్షల 51వేల రూపాయల భారీ విరాళాన్ని అందించారు. శనివారం జరిగిన ఆదిలాబాద్ జిల్లా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ మీటింగ్ లో పార్టీ ఆఫీస్ కోసం మన రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం కేటాయించిన ఒక ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కొరకు సహాయం అందించాల్సిందిగా డీసీసీ అధ్యక్షుడి విజ్ఞప్తికి మేరకు మొట్టమొదటగా తాను అదే రోజు స్పందించి భూమి రిజిస్ట్రేషన్ కోసం అయ్యే పూర్తి ఖర్చులు తాను భరిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం మాట నిల బెట్టుకున్నానన్నారు. సోమవారం పట్టణంలోని చిలుకూరి లక్ష్మీ గార్డెన్ లో జరిగిన మావల ఆదిలాబాద్ రూరల్ మండల కమిటీ సమావేశంలో తన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డితో కలిసి లక్షల 51వేల రూపాయల చెక్కులను డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ కు అందించారు. ఈ నిధుల్ని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఆఫీస్ ల్యాండ్ రిజిస్ట్రేషన్ కొరకు వాడగలరని ఆయన విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రిగా చేయడం కోసం, రేవంత్ రెడ్డి గారిని మరొకసారి ముఖ్యమంత్రిని చేయడం కోసం అందరం కలిసి కట్టుగా మరింత కష్టపడదామని పిలుపునిచ్చారు. అటు భారీ విరాళాన్ని అందించిన కంది శ్రీనివాస రెడ్డికి డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ కృత జ్ఞతలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.




అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 3: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్




ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా డిజిటలైజేషన్ చేపట్టాలన్నారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ( హేతుబద్ధీకరణ) ప్రక్రియలపై జిల్లాల వారిగా సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉంటే, వారిని ఒకే పోలింగ్ కేంద్రం కిందకు వచ్చేలా రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్.చిత్రు, డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ ఆగస్టు 03 ( లోకల్ గైడ్ ప్రతినిధి)ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం డి.పోచంపల్లి నివాసులు బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నేత దుండిగల్ మునిసిపల్ ఎక్స్. చైర్మన్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నోట్‌బుక్‌ల పంపిణీ ద్వారా విద్యార్థులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చిన బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి జక్కుల శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, కోల్తూర్ మల్లేష్, ప్యాక్.ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు లద్దీపేర్ల బిక్షపతి గౌడ్, ఈ.శ్రీనివాస్ గౌడ్, దార మహేష్, శంకరప్ప, మేడల వెంకటేష్ గౌడ్, నినీత్ చౌదరి, శంకర్ గౌడ్, సాయి, పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన తహసీల్దార్



నారాయణపేట ఆగస్టు 3:మాగనూరు మండల కేంద్రం లోని మండల సముదాయ భవనం లో సోమవారం తహశీల్దార్ రహమాన్ 14 మంది లబ్ది దారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, జీపీఓ రాము, జూనియర్ అసిస్టెంట్ యాదయ్య, లింగం, సర్పంచ్ లు జనార్దణమ్మ, రవీందర్, నర్సిములు, నాయకులు ఆనంద్ గౌడ్, వాకిటి శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌళిక వసతులు కల్పించాలి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద రూ.3.62 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన

ఖమ్మం నగర భవిష్యత్ అవసరాలకు 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలిభూమి కేటాయింపు పూర్తికాగానే పనులు ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి



ఖమ్మం, ఆగస్టు 3: లోకల్ గైడ్:రానున్న పదేళ్లలో ఖమ్మం నగరం మరింత విస్తరించనున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌళిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం రఘునాథపాలెం మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద నూతనంగా రూ.3.62 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో రాబోయే విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. రానున్న పదేళ్ల అవసరాలను అంచనా వేసి అదనపు విద్యుత్ ఉపకేంద్రాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం ఖమ్మం నగరానికి 132 కేవీ విద్యుత్ ఉపకేంద్రం అత్యవసర అవసరమని పేర్కొన్న మంత్రి, ఉపకేంద్రం ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని వెంటనే గుర్తించి, ఎక్కడ నిర్మించాలనే అంశంపై ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. స్థల ఎంపిక, అంచనా వ్యయం, సాంకేతిక ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి తక్షణమే పంపించాలని ఆదేశించారు.కొత్తగా ప్రతిపాదించే విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని, భూమి కేటాయింపు పూర్తికాగానే శంకుస్థాపన చేసి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి జిల్లాకు చెందిన వారే కావడంతో అవసరమైన పరిపాలనా, ఆర్థికపరమైన అనుమతులు త్వరితగతిన లభిస్తాయని అన్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల నుంచి అవసరమైన అనుమతులు, ఎన్ఓసీలు సకాలంలో జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.విద్యుత్ మౌళిక వసతుల అభివృద్ధి ద్వారా ఖమ్మం నగర భవిష్యత్ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల, యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

వైద్య కళాశాల పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలి

హాస్టళ్లు సెప్టెంబర్‌లో, అడ్మిన్ బ్లాక్ అక్టోబర్‌లో, అన్ని పనులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి

వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలి



ఖమ్మం, ఆగస్టు 3: లోకల్ గైడ్:ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.సోమవారం రఘునాథపాలెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (షెడ్యూల్) సిద్ధం చేయాలని సూచించారు. వైద్య కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్, అంతర్గత రహదారులు పూర్తి చేయాలని, అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు నిరంతరం ఫాలోఅప్ చేసి త్వరితగతిన ఆమోదాలు పొందాలని అధికారులను ఆదేశించారు.బాలికల హాస్టల్ నిర్మాణాన్ని సెప్టెంబర్ 1 నాటికి పూర్తి చేయాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహతో టెలిఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల పూర్తి కోసం అదనంగా రూ.64 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని, ప్రధానంగా విద్యుత్, మౌళిక సదుపాయాల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నిధులు మంజూరైతే పూర్తి చేసి కళాశాలను ప్రారంభించే అవకాశం ఉంటుందని వివరించారు.ముందుగా గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌కు సంబంధించిన విద్యుత్ పనులను పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని, సెప్టెంబర్‌లో హాస్టళ్ల నిర్మాణం, అక్టోబర్‌లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ పనులు పూర్తి చేసి, డిసెంబర్ చివరి నాటికి అన్ని నిర్మాణాలను పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు.ఖమ్మంలో ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో అప్పటిలోగా అన్ని పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే జిల్లా కలెక్టర్, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వైద్య కళాశాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, మొత్తం 17 బ్లాకులు, పేరెంట్స్ లాంజ్, కిచెన్, డైనింగ్ హాల్‌తో పాటు అన్ని నిర్మాణాలను నాణ్యతతో పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హాస్టళ్లు, అకడమిక్ బ్లాకులు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, వైద్య శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ వి.భుజంగరావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 03 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ఈ వేడుకకు సంబంధించి వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని అన్నారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. సన్నాహక సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,. డీఆర్డీఓ సాయన్న, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎడమ చేతి మాయాజాలం... రెండు దశాబ్దాలుగా చిత్రకళకు జీవం పోస్తున్న తరుణి వీరాచారి



యాదాద్రి జిల్లా, తుర్కపల్లి ఆగస్టు 03: లోకల్ గైడ్:ప్రత్యేక కథనం“కుడి చేయి కాకపోయినా... ఎడమ చేతితోనే అద్భుతాలను ఆవిష్కరిస్తూ కళాభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నారు చిత్రకారుడు తరుణి వీరాచారి.”యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తరుణి వీర చారి దాదాపు రెండు దశాబ్దాలుగా చిత్రకళను తన జీవిత ధ్యేయంగా మార్చుకున్న తరుణి వీరాచారి, ఎడమ చేతితో వేలాది ముఖచిత్రాలు, ప్రకృతి దృశ్యాలు, ఆధ్యాత్మిక చిత్రాలు, ప్రముఖుల పోర్ట్రైట్లను అత్యంత నైపుణ్యంతో రూపొందిస్తున్నారు. ఆయన ప్రతి చిత్రంలో భావోద్వేగం, జీవం, కళాత్మకత స్పష్టంగా కనిపించడం విశేషం.బాల్యం నుంచే చిత్రలేఖనంపై ఆసక్తి పెంచుకున్న తరుణ్ వీరాచారి, క్రమశిక్షణతో సాధన చేస్తూ తనకంటూ ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్నారు. సాధారణ పెన్సిల్ స్కెచ్‌ల నుంచి రంగుల చిత్రాల వరకు అనేక రూపాల్లో తన ప్రతిభను చాటుకున్నారు.ప్రత్యేకతే గుర్తింపుఎడమ చేతితో చిత్రాలు గీయడం అంత సులభం కాదు. అయినప్పటికీ దానినే తన ప్రత్యేక గుర్తింపుగా మలుచుకున్న తరుణి వీరాచారి, ప్రతి చిత్రంలో సూక్ష్మమైన హావభావాలను అద్భుతంగా ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు.సమాజానికి చేరువగా కళప్రముఖుల చిత్రాలతో పాటు సామాజిక అంశాలు, జాతీయ పండుగలు, మహనీయుల జయంతులు, సేవా కార్యక్రమాలకు సంబంధించిన చిత్రాలను కూడా రూపొందిస్తూ కళ ద్వారా సమాజానికి సందేశాన్ని అందిస్తున్నారు. యువతలో చిత్రలేఖనంపై ఆసక్తి పెంచేందుకు కూడా కృషి చేస్తున్నారు.గుర్తింపులు -- ప్రశంసలుతన కళా ప్రయాణంలో పలు సంస్థల నుంచి ప్రశంసలు, సన్మానాలు అందుకున్న తరుణ్ వీరాచారి, కళ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్నారు. ఆయన చిత్రాలు పలువురు కళాభిమానుల ఇళ్లలో ప్రత్యేక స్థానం సంపాదించాయి.“చిత్రకళ అనేది కేవలం వృత్తి కాదు... మనసులోని భావాలను ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప భాష” అని తరుణి వీరాచారి చెప్పడం ఆయన కళాప్రేమకు నిదర్శనం.రెండు దశాబ్దాలుగా ఎడమ చేతితో అద్భుత చిత్రాలను సృష్టిస్తూ తన ప్రత్యేక ముద్ర వేసుకున్న తరుణ్ వీరాచారి, యువ చిత్రకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## ప్రజావాణికి 121 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 03 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. సహేతుక వివరణలతో కూడిన వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గొట్టం మల్లయ్య జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

గొట్టం మల్లయ్య జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని 9వ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్‌ను బహుకరించారు.అలాగే దర్గా వీధిలోని ఉర్దూ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు ట్యూబ్ లైట్లను అందజేశారు.అనంతరం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఒక పూట మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి, అక్కడి దివ్యాంగులకు ప్రేమతో భోజనం వడ్డించారు.గొట్టం మల్లయ్య సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, వారి కుటుంబ సభ్యులు సమాజ సేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో గొట్టం లక్ష్మి, గొట్టం స్వప్న మహేష్, గొట్టం వరలక్ష్మి రాజు, గొట్టం జ్యోతి శ్రీనివాస్, కత్తెర్ల పోచమ్మలు, శ్రీగిరి కనకమ్మ, శ్రీగిరి సుధాకర్, తుమ్మ రాజ్ కుమార్, రఫిక్, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

అదనపు కలెక్టర్ వి.భుజంగరావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 03 : జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం అన్ని సంక్షేమ శాఖల ప్రభుత్వ విద్యా సంస్థల అధికారులు, నిర్వాహకులు, కాంట్రాక్ట్ ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష జరిపారు. ఇటీవల పలు హాస్టళ్ళు, గురుకులాలను క్షేత్రస్థాయిలో సందర్శించిన సమయంలో నిర్వహణపరమైన లోపాలు తన దృష్టికి వచ్చాయని, తక్షణమే వాటిని సరిదిద్దుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు డైట్ సమకూర్చాలని సూచించారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలు నాణ్యమైన, తాజా కూరగాయలు, పండ్లు, మాంసాహారం సరఫరా చేసేలా నిశిత పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా నాసిరకం వస్తువులు, చికెన్, మటన్ వంటివి సరఫరా చేస్తే వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో అలసత్వం వహిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. నిబంధనలు పాటించని కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేసి, కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని హాస్టళ్ళు, గురుకులాల నిర్వాహకులకు హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారులు, ఆర్.సీ.ఓ లు క్రమం తప్పకుండా విద్యా సంస్థలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించాలని అదేశించారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఈ.ఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం. గ్రీవెన్స్ డేలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల నుంచి వచ్చిన 58 మంది బాధితులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కి అందజేశారు.ఈ సందర్భంగా ప్రతి బాధితుడి ఫిర్యాదును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ స్వయంగా పరిశీలించి, వారి సమస్యలను విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్టపరంగా, నిష్పాక్షికంగా విచారణ జరిపి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసం, ఆర్థిక లావాదేవీలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు.

# నందికొండ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావు...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ జన .సైదులు , మునిసిపల్ కమీషనర్ విధులు నిర్వహిస్తున్న సి.హెచ్ సైదులు బదిలీపై వెళ్లడం జరిగింది. సోమవారం నాడు నూతన నందికొండ మున్సిపల్ కమిషనర్ గా వా.కొటేశ్వర్ రావు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీలో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ,అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది నూతన కమిషనర్ ను శాలువా తో సత్కరించి అభినందలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 03: నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాల మెరుగుదల, వైద్య సేవల విస్తరణ, అవసరమైన సిబ్బంది నియామకం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా షబ్బీర్ అలీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి , బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి , ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి , నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి టీయూడబ్ల్యూజే, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

జిల్లా అధ్యక్షుడు సలీం పాషా

గండిపేట్ మండల జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా రాము యాదవ్ ఎన్నిక





గండిపేట్, ఆగస్టు 3 (లోకల్ గైడ్): జర్నలిస్టులకు ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టి యు డబ్ల్యూ జె, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలీం పాషా అన్నారు. సోమవారం నార్సింగి సర్కిల్ మంచిరేవుల కమ్యూనిటీ హాల్లో టి యు డబ్ల్యూ జె, ఐజేయు ఉపాధ్యక్షులు భీమన్న , జాయింట్ సెక్రెటరీ సూర్య నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాజు ఆధ్వర్యంలో గండిపేట్ మండల జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ మండల జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా రాము యాదవ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... జర్నలిస్టు సమస్యల కోసం టి యు డబ్ల్యూజె నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు,జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భీమా పథకం కోసం ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకమును రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రకటన చేస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సలీం పాషా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వారికి ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు వెంటనే కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, పాలకుల దృష్టికి తీసుకురావాలన్నారు.గండిపేట మండల నూతన జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా ఎంపికైన రాము యాదవ్ మాట్లాడుతూఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న పాత్రికేయులు అందరికీ ధన్యవాదములు తెలిపారు. నిత్యం అందుబాటులో ఉంటూ జర్నలిస్టుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల ఆదేశాలను, కార్యక్రమాలను గండిపేట మండలంలో విజయవంతం అయ్యేలా సభ్యులందరం కలిసి సమిష్టిగా పని చేస్తామని స్పష్టం చేశారు. మండల అధ్యక్షుడు జి. రాము యాదవ్(వార్త )ఉపాధ్యక్షులు,గోపాల్ (సూర్య)టి. సత్యం గౌడ్( సాక్షి) బి.ప్రవీణ్ యాదవ్ (దిశ) ప్రధాన కార్యదర్శి ఎస్. నరేందర్ (తెలుగు ప్రభ) కోశాధికారి : పి.నర్సింలు (నినాదం)సంయుక్త కార్యదర్శులుఎ. శివకుమార్ (ప్రజా సాక్షి) ఎస్. ప్రభాకర్ (మన తెలంగాణ) జి. నరేష్ కుమార్ (నవ తెలంగాణ )ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. విజయ్ కుమార్ (ఆంధ్రప్రభ)ఎన్.రామకృష్ణ,(క్యూ న్యూస్) కార్యవర్గ సభ్యులుగా ఎం విజయ్ ప్రతాప్,( లోకల్ గైడ్) దాసరి రవి కుమార్ ( విజేత)లక్ష్మి నారాయణ, (ఈనాడు),శ్యామ్ కుమార్ (క్రై మిర్రర్) సుగ్రీవ్ (విజయ క్రాంతి) గౌరవ సలహా దారులుగా రాజేందర్ రెడ్డి (సాక్షి) రాజు (నమస్తే తెలంగాణ) విష్ణు (ఆంధ్రజ్యోతి) సత్యకుమార్(ఈనాడు) ఎన్నికయ్యారు.

# 30 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రుల సమ్మేళనంలో విషాదం.. గుండెపోటుతో పూర్వ విద్యార్థి మృతి



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 3 30 ఏళ్ల తర్వాత ఆత్మీయంగా కలుసుకొని ఆనంద క్షణాలను పంచుకోవాల్సిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. బ్రాహ్మణపల్లి యూపీఎస్‌లో 1997--98 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా వారి సహచరుడు జల యాదగిరి అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు.అక్కడే ఉన్న తోటి స్నేహితులు వెంటనే స్పందించి ఆయనను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఎంతో కాలం తర్వాత కలుసుకున్న మిత్రులు సంతోషంగా గడపాల్సిన వేళలో ఈ విషాద ఘటన చోటుచేసుకోవడంతో సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆనందోత్సాహాల మధ్య జరగాల్సిన కార్యక్రమం ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకోవడం తో అక్కడ విషాద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ జల యాదగిరి పార్థివ దేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ధైర్యం చేకూరాలని ప్రార్థిస్తూ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# మీడియా ముసుగు - ఇసుక దోపిడీ రాజ్యాంగం!

మమ్మల్ని ఆపేదెవరు? సరిహద్దుల్లో మాఫియా సైరన్

పోలవరం, కొవ్వూరు

ర్యాంపుల నుండి యథేచ్ఛగా అక్రమ రవాణా



నిత్యం లక్షల దోపిడీ – నిద్రమత్తులో యంత్రాంగం!

లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటచట్టాన్ని రక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తుంటే సమాజానికి అద్దం పట్టాల్సిన కొందరు మీడియా ముసుగు వేసుకుని కాసుల వేటలో తరిస్తుంటే, అశ్వారావుపేట సరిహద్దుల్లో ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది. మమ్మల్ని అడిగేదెవరు? ఆపేదెవరు? అన్న చందంగా సరిహద్దు దాటుతున్న ఇసుక టిప్పర్లు లక్షల రూపాయల చట్టవిరుద్ధ రాబడికి రహదారిగా మారాయి.

## ఉచితం ఆంధ్రాలో... దోపిడీ తెలంగాణలో!

ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు అతి సమీపంలో ఉన్న అశ్వారావుపేటను ఆసరాగా చేసుకుని ఇసుక అక్రమార్కులు పేట్రేగిపోతున్నారు. ఆంధ్రా ప్రాంతంలో ఇసుక ఉచిత విధానాన్ని తమ అక్రమ సంపాదనకు లైసెన్స్‌గా మార్చుకున్నారు. పోలవరం, కొవ్వూరు ర్యాంపుల నుండి రాజమార్గంలో ఇసుకను తరలిస్తున్నారు. పాపిడిగూడెం, పేటమాలపల్లి, రాచన్నగూడెం, జీలుగుమిల్లి జాతీయ రహదారుల మీదుగా పగలు, రాత్రి తేడా లేకుండా దర్జాగా టిప్పర్లు పయనిస్తున్నాయి. ఒక్కో టిప్పర్‌లో 35 నుండి 40 టన్నుల ఇసుకను నింపి, ఒక్కో ట్రిప్‌కు ఏకంగా రూ. 40,000 వరకు అక్రమ లాభాలు గడిస్తున్నారు. ?పదుల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తూ, నెలకు కోటి రూపాయలకు పైగా అక్రమ వ్యాపారం ముసుగులో ఏకాకిగా గడిపేస్తున్నా అధికారులు కనీసం కన్ను ఎత్తి చూడకపోవడం వెనుక అర్థమేమిటి?

## మీడియా ముసుగు, కొందరు ప్రతినిధుల వెన్నుదన్ను

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టాల్సిన మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో ఉన్న కొందరు పాత్రికేయులు, ఈ ఇసుక మాఫియాకు కొమ్ముకాస్తుండటం అత్యంత దిగ్భ్రాంతికరం! జర్నలిజం ముసుగు వేసుకొని, అక్రమార్కుల వద్ద లబ్ధి పొందుతూ, వారి అక్రమ రవాణాకు రక్షణ కవచంగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజాన్ని నిలదీయాల్సిన కలాలు, కాసుల కోసం అమ్ముడుపోయి, మాఫియాకు రహదారి పాస్ లుగా మారడం ప్రజాస్వామ్యానికే పట్టుకున్న గ్రహణం.

## నిద్రమత్తులో యంత్రాంగం మైనింగ్, పోలీస్, రెవెన్యూ బాధ్యత ఏది

ఆంధ్రా నుండి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లు చెక్‌పోస్టులు, జాతీయ రహదారుల మీదుగా వెళ్తున్నా ఒక్క వాహనం కూడా పట్టుబడకపోవడం వెనుక భారీ కుట్ర దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రజల నేరుగా సంధిస్తున్న ప్రశ్నలు

రోజుకు పదుల సంఖ్యలో 40 టన్నుల ఇసుక టిప్పర్లు వెళ్తుంటే పోలీస్, మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు?అధికారులకు ఈ అక్రమ రవాణా కనిపించడం లేదా? లేక మాఫియా ఇచ్చే నజరానాల మత్తులో కళ్లు మూసుకున్నారా??నెలల తరబడి సాగుతున్న ఈ రాబందుల దందాపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏది? ?సరిహద్దుల్లో ప్రజాధనాన్ని, ప్రకృతి వనరులను దోచుకుంటూ, కృత్రిమ అభద్రతను సృష్టిస్తున్న ఇసుక మాఫియాపై, వారికి సహకరిస్తున్న నకిలీ/స్వార్థ మీడియా ప్రతినిధులపై, అలాగే ముడుపుల మత్తులో ఉన్న సంబంధిత అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు తీవ్ర స్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించి, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో దాడి చేయించకపోతే అశ్వారావుపేట వేదికగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# ప్రీ ప్రైమరీ పేరుతో అంగన్వాడి సెంటర్ నుంచి చిన్న పిల్లల్ని దూరం చేయకండి.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యముకు ఏఐటీయుసి అంగన్వాడీ టీచర్లు మెమోరాండం.

శాసనమండలిలో ప్రస్తావిస్తా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ప్రీ ప్రైమరీ స్కూల్ పేరుతో అంగన్వాడి సెంటర్ లో ఉన్నటువంటి మూడు సంవత్సరాల లోపు పిల్లల్ని కూడా ప్రభుత్వం ఇటువల నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్స్ సెంటర్లో చేర్చడం సరి అయింది కాదని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి కోరారు. సోమవారం ఏఐటీయూసి ఆధ్వర్యంలో నల్లగొండలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కి అంగన్వాడీ టీచర్ల సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. అంగన్వాడిల సమస్యలను ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కి వివరించడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రీ ప్రైమరీ స్కూల్లో నాలుగు సంవత్సరాల పైబడిన పిల్లల్ని చేర్చుకోవాలి ఉన్నప్పటికీ రెండున్నర సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాలలోపూ పిల్లల్ని కూడా ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్చడం వల్ల అంగన్వాడి సెంటర్లు మొత్తం ఖాళీ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగు సంవత్సరాలు దాటిన పిల్లలు మాత్రమే చేర్చుకోవాలని కానీ దానికి భిన్నంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ స్కూల్ టీచర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఐసిడిఎస్ పిడి కృష్ణవేణితో మాట్లాడిన ఎమ్మెల్సీ.

చిన్నపిల్లల్ని ఏ విధంగా ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పిస్తున్నారని నిబంధనలలో ఏముందని వారు పీడీ కృష్ణవేణి ని ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం మాత్రమే నడుచుకోవాలని వారు పిడి కి సూచించారు. పిడి స్పందించి నాలుగు సంవత్సరాలు దాటిన వారిని మాత్రమే తీసుకునే విధంగా చూస్తామని ఎమ్మెల్సీ కి చెప్పడం జరిగింది. అంగన్వాడీ టీచర్ హెల్పర్ల సమస్యలపై రాబోయే శాసన మండలీ సమావేశాల్లో ప్రస్తావిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి అంగన్వాడీ టీచర్లకు వేతనం 18000 సమ్మె కాలపు వేతనం రిటైర్మెంట్ టీచర్ల బెనిఫిట్స్ అంగన్వాడి సెంటర్ లకు సొంత భవనాలు , ఇతర సమస్యలను శాసన మండలి లో ప్రస్తావిస్తామని వారు చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో మోతిలాల్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడమ సుమతమ్మ, జిల్లా నాయకులు ఏం శాంత కుమారి,,ఎన్ సరస్వతి, వి కవిత, ఏ నాగలక్ష్మి, పి ప్రసన్న లత, జే స్వరాజ్యం, ఏ యాదమ్మ, ఎం లక్ష్మి, ఎస్ బిక్షపమ్మ, బి కవిత, జే ధనమ్మ, జి నిర్మల, కే స్వప్న ,బి లలిత ,ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

# అకుతోటపల్లి క్వారీల వివాదం మళ్లీ కలెక్టర్ దృష్టికి.. గ్రామస్థుల ఆందోళన కొనసాగుతోంది.




లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 3: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం అకుతోటపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 302, 304లో ప్రతిపాదిత క్వారీలు, స్టోన్ క్రషర్ల ఏర్పాటుపై గ్రామస్థుల నిరసన మరింత ఉధృతమైంది. క్వారీల ఏర్పాటును పూర్తిగా నిలిపివేయాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం మరోసారి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గ్రామస్థుల కథనం ప్రకారం, జూలై 31న రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపిసిబి) తదితర శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టినప్పటికీ, గ్రామ ప్రజల ప్రధాన అభ్యంతరాలు పూర్తిస్థాయిలో నమోదు కాలేదని ఆరోపించారు. ముఖ్యంగా మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) తనిఖీలో పాల్గొనకపోవడం తో వాస్తవ పరిస్థితులు అధికారులకు పూర్తిగా తెలియలేదని పేర్కొన్నారు.ప్రతిపాదిత క్వారీ ప్రాంతానికి సమీపంలో ప్రభుత్వ పాఠశాలలు, నివాస ప్రాంతాలు, వ్యవసాయ భూములు, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) సుమారు 800 మీటర్ల దూరంలో మాత్రమే ఉండటంపై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్వారీల లో జరిగే బ్లాస్టింగ్, ధూళి కాలుష్యం, శబ్ద కాలుష్యం కారణంగా విద్యార్థులు, రోగులు, గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులు, వైద్య సిబ్బంది ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు కలెక్టర్ కు వివరించారు.అదేవిధంగా భారీ టిప్పర్లు, లారీల రాకపోకలతో గ్రామ రహదారుల భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని, గ్రామంలోని ప్రశాంత వాతావరణం దెబ్బతింటుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు ప్రజారోగ్యం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్వారీల కు అనుమతులు ఇవ్వవద్దని వారు విజ్ఞప్తి చేశారు.గ్రామస్థుల వినతి పై స్పందించిన అదనపు కలెక్టర్, విషయాన్ని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టి జి పి సి బి) ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తో నేరుగా మాట్లాడి పూర్తి వివరాలు కోరినట్లు తెలిసింది. అవసరమైతే అన్ని సంబంధిత శాఖలతో మరోసారి సమగ్ర పరిశీలన నిర్వహించి, గ్రామస్థుల అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం.అకుతోటపల్లి గ్రామస్థులు మాత్రం “ప్రజల ఆరోగ్యం, విద్య, పర్యావరణం దృష్ట్యా క్వారీలు, స్టోన్ క్రషర్ల ఏర్పాటును పూర్తిగా నిలిపివేయాలి” అనే తమ డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# కొత్తూరుకు కొత్త కళ

## రూ.50 లక్షలతో మున్సిపాలిటీలో 53 ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్ ఆగష్టు 03 (లోకల్ గ్రైడ్ ) కొత్తూరు మున్సిపాలిటీకి కొత్త కళ వచ్చిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కొత్తూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ఆయా వార్డుల పరిధిలోని తిమ్మాపూర్,స్టేషన్ తిమ్మాపూర్ అక్కివేనిగూడ, కుమ్మరిగూడ,కొత్తూరు, కొత్తూరు తండాలలో కొత్తగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రధాన చౌరస్తాలు,రద్దీ ప్రాంతాలలో హైమాస్ట్ లైట్లు అందుబాటులోకి రావడంతో కాలనీలలో చీకటి సమస్యలు తొలిగిపోతాయని,రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే ప్రజలకు మరియు వాహనదారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు.కొత్తూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి,సీఐ నాగార్జున రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, సర్పంచ్ కొమ్ము కృష్ణ,మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచులు ఏనుగు జనార్దన్ రెడ్డి,జగన్, నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, సీనియర్ నాయకులు కమ్మరి జనార్దన్ చారి,ఇందూరి శ్రీనివాస్,పీర్ల గూడెం మహేష్ గౌడ్,గోవిందు నాయక్,భరత్ గౌడ్, తుప్పర రమేష్,చింత సాయి తేజేశ్వర్,కోస్గి మహేష్,కోస్గి కుమార్,కూన శివ కుమార్ గౌడ్,కోస్గి బాలు,కోస్గి దశరథ్,చిలకమర్రి నరసింహ,పాశం కృష్ణ,వెంకటయ్య,జితేందర్ రెడ్డి,శివ, కొండ రెడ్డి సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వరుస పరామర్శలు .. మృతులకు నివాళులు, బాధిత కుటుంబాలకు ధైర్యం



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 3: కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ముందుగా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ ఖాదర్ ఖాద్రి మాతృమూర్తి మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులతో కలిసి వారి నివాసానికి చేరుకుని మృతురాలి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖాదర్ ఖాద్రి తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం.మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జెల్లా యాదగిరి మరణవార్త తెలుసుకుని వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని ఓదార్పు పలికారు.తదుపరి తుక్కుగూడ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చుక్కాపూర్ మాజీ సర్పంచ్ యాదయ్య గారిని పరామర్శించి, వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడారుమెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా. తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి తల్లి పరమపదించిన విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి మనోధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ, “ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామ్యం కావడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.ఈ పరామర్శ కార్యక్రమాల్లో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కే ఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, కడ్తాల్ సర్పంచ్, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఫెరోజ్, అలీమ్, శివతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై సంతోష్ రెడ్డికి ఘన సన్మానం




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 3:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంతోష్ రెడ్డిని సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని, వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు.అంబేద్కర్ యువజన సంఘం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులు, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించే దిశగా కృషి చేయాలని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు వస్పుల సురేష్, ప్రధాన కార్యదర్శి మీసాల రమేష్, జాయింట్ సెక్రటరీ ఎండి అప్సర్, కల్చరల్ యాక్టివిటీస్ అధ్యక్షుడు వస్పుల ప్రభుశంకర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ లండం శివతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావానికి 30 ఫిర్యాదులు




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 30: నిజామాబాద్? సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 30 ఫిర్యాదులు అందాయి. సీపీ సాయిచైతన్య స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం సి పి మాట్లాడుతూ.. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వేచ్ఛగా పోలీసు సేవలను వినియోగించుకోవాలన్నారు. వారి సమస్యలను చట్టప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పోలీస్? శాఖ పనిచేస్తుందని అన్నారు.

## విశ్వశాంతి కోసం ప్రత్యేక పూజలు

### మహా చండీయాగంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 3: కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ దివ్య మంగళ శాసనాలతో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహా చండీయాగం మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతోంది. ఈ సందర్భంగా కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.యాగశాల వద్ద వేద పండితులు అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం యాగంలో పాల్గొన్న నాయకులు స్వామీజీ ఆశీర్వాదాలు స్వీకరించి రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి, సామరస్యం నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో మానవీయ విలువలు, పరస్పర ప్రేమాభిమానాలు, ఐక్యత పెంపొందేందుకు ఇటువంటి మహా యాగాలు దోహదపడతాయని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతికి యాగాలు ప్రతీకలని, విశ్వశాంతి, ధార్మిక చైతన్యం, సామాజిక ఐక్యతకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులు, వేద పండితులను అభినందిస్తూ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాగ నిర్వాహకులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి
## సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్
## కళాకారుల ఆటపాటలతో మారుమోగిన సిడితాండ

**అందరూ సంతోషంగా ఉండేలా దీవించమని అమ్మవారిని వేడుకోలు**

కొత్తూర్ ఆగష్టు 03 ( లోకల్ గైడ్ )వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని సిడి తాండ



సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.నందిగామ మండలం సిడి తాశీడ గ్రామంలో ఆదివారం దుర్గామాతకు (మెరమ్మా యాడి) బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. సిడితండ సర్పంచ్ గబ్రుచౌహాన్ ఆధ్వర్యంలో మహిళల ఆటపాటలతో,డిజె సౌండ్ సిస్టం మధ్య,పోతురాజుల విన్యాసాల మధ్య, టపాకాయలు కాలుస్తూ ఘనంగా జరిగాయి.ఈ బోనాల వేడుకలతో తండాలో ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది.చిన్న,పెద్ద,ముసలి ముతక,వయోభేదం లేకుండా మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ.. ఏలినీవో ఎఫెక్ట్ ప్రభావం పడకుండా ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించేలా దీవించమని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్,శాంతి శ్రీను,పాత్లావత్ శ్రీనునాయక్, మేఘవత్ నాగేష్, పత్తి శ్రీను, నాయకులు మూడావత్ తులసి రామ్, కిషన్ నాయక్, చందర్ నాయక్, లింబ్య నాయక్, రూపా సింగ్ ,శంకర్ నాయక్, హేమంత్ నాయక్,రాములు నాయక్,గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు.




మంథని, ఆగష్టు, 03:(లోకల్ గైడ్ )మంథని పట్టణంలో నిర్మాణంలో ఉన్న సమీకృత ఆర్డీవో కార్యాలయం, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా మంథని పట్టణంలోని బొక్కలవాగు చెక్‌డ్యాం ఆధునికరణ, కట్ట పై సుందరీకరణ పనులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు భూమిపూజ చేశారు.కోకాకోలా కంపెనీ సీఎస్ఆర్ నిధుల కింద రూ.2 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.చెక్‌డ్యాంలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, కట్టపై వాక్‌వే, చిన్నారుల పార్క్, పచ్చదనం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మంథని పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.కోకాకోలా కంపెనీ తో యువతకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ శివారులో ప్రతిపాదిత కోకాకోలా ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సుమారు 250 ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కోకాకోలా సంస్థ ప్రతినిధులతో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు పరిశీలించారు.ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన భూమి, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల పై అధికారులు మంత్రికి వివరాలు అందించారు.ఈ సందర్భంగా పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు స్థానిక యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన అన్ని అంశాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.కోకాకోలా ఫ్యాక్టరీ ఏర్పాటుతో పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగానికి మరింత ఊతం లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని శ్రీధర్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు గౌరవ ప్రజాప్రతిథులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భూభారతి ప్రాజెక్ట్ లో ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 03: భూభారతి ప్రాజెక్ట్?లో ఫీల్డ్? టెక్నికల్? స్టాఫ్? సమస్యలు పరిష్కరించాలని డిమాండ్? చేశారు. ఈ మేరకు వారు సోమవారం ప్రజావాణిలో



నిజామాబాదు జిల్లా అదనపు కలెక్టర్? భుజంగరావు ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఫీల్డ్? టెక్నికల్? ఉద్యోగుల అసోసియేషన్? స్టేట్? ఉమెన్? వింగ్? వైస్? ప్రెసిడెంట్ పసల వసుంధర మాట్లాడుతూ.. ధరణి ప్రాజెక్ట్ అమలులోకి వచ్చినప్పటి నుంచి తాము రెవెన్యూ విభాగానికి నిరంతరాయంగా సాంకేతిక సేవలందిస్తున్నామన్నారు. భూ భారతి ప్రాజెక్ట్?లోనూ తాము పనిచేస్తున్నామని వివరించారు. తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, కలెక్టరేట్, ఇతర రెవెన్యూ కార్యాలయాలలో ఆన్‌లైన్ భూ లావాదేవీలను నిర్వహించడం, మ్యుటేషన్ సేవలు, డేటా ధృవీకరణ, పోర్టల్ నిర్వహణ, సాంకేతిక సమస్యల పరిష్కారం అన్నింటిలోనూ తాము విధులు నిర్వహిస్తున్నామని వివరించారు. ఉద్యోగ భద్రత లేక తమకు రావాల్సిన జీతాలు నెలల తరబడిగా రావట్లేదని ఆమె వాపోయారు. జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని వాపోయారు. జిల్లావ్యాప్తంగా 33 మంది ఎఫ్?టీఎస్? సిబ్బందికి నెలవారీగా జీతాలు ఇవ్వాలని.. బకాయిలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్? చేశారు. అలాగే సిబ్బంది సేవలను ఎప్పటిలాగే పునురుద్ధరించాలని డిమాండ్? చేశారు.

## ఉప్పల్ సమస్యలపై కమిషనర్‌కు ఎమ్మెల్యే వినతి

**ప్రజావాణిలో 24 ఫిర్యాదుల స్వీకరణ.. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ శాఖలకే అధిక వినతులు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 03:- ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి అందిన వినతులను ప్రాధాన్య క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి, అర్హత కలిగిన వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం పెంచి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 24 ప్రజా ఫిర్యాదులు అందాయి. వీటిలో ఇంజినీరింగ్ శాఖకు 10, టౌన్ ప్లానింగ్ శాఖకు 10, రెవెన్యూ శాఖకు 2, ఎలక్ట్రికల్ శాఖకు 1, పరిపాలన శాఖకు 1 వినతి చొప్పున నమోదయ్యాయి. మౌలిక వసతులు, నిర్మాణ అనుమతులు, పారిశుద్ధ్యం, రెవెన్యూ, ప్రజా సేవలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి, నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రజాకేంద్రిత పాలన అందించేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు.

## పాడైన కూరగాయల సరఫరాపై మండిపాటు
## --- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం..

--- కంప్యూటర్ విద్య ను పూర్తి స్థాయిలో అందు బాటులోకి తేవాలి.

--- కస్తూర్బా గాంధీ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్టు 3:కస్తూర్బా గాంధీ పాఠశాలకు పాడైన కురగాయలను పరఫరా చేయడంపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. సోమవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు. ముందుగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి చదువు, వసతి, భోజనం, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి అక్కడ వినియోగిస్తున్న వంట సామగ్రి, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాడైపోయిన కూరగాయ లను సరఫరా చేసిన విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, నాసిరకం, పాడైన కూరగాయలను సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంబంధిత బిల్లుల చెల్లింపును తక్షణమే నిలిపివేసి పూర్తి విచారణ నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ఆధునిక విద్య కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంప్యూటర్లు నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే, వాటిని వెంటనే మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. డిజిటల్ విద్య ప్రతి విద్యార్థికి అందేలా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల హాజరు రికార్డును పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకునేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను బలోపేతం చేయడాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల్లో నాణ్యమైన విద్య, డిజిటల్ సౌకర్యాలు, మెరుగైన వసతి, పోషకాహారం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో పొందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, సర్పంచ్ మద్దిలేటి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో ఎస్ కె ట్రేడర్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

-ఖమ్మం ప్రజలను ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్




ఖమ్మం:లోకల్ గైడ్ స్థాప రిపోర్టర్ ఆగస్టు 2, ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్ లో ఎస్ కె ట్రేడర్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.వినోదపు రైడ్‌లు జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్ మరియు కొలంబస్ వంటి సరదా కార్యకలాపాలు మరియు రైడ్‌లు కుటుంబాలు మరియు పిల్లలకు అనుకూలంగా ఉంటాయి.ఫుడ్ కోర్టులు అనేక స్థానిక ఆహార మరియు చిరుతిండి దుకాణాలు. షాపింగ్ స్టాల్స్ లో గృహ వంటగది సామాగ్రి దుస్తులు బొమ్మలు మరియు ఫ్యాషన్ ఆభరణాలను విక్రయించే అనేక రకాల విక్రేతలు అందుబాటులో ఉంటాయని ఆగస్టు నెల మొత్తం ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులో నిర్వాహకులు జానకి రామయ్య తెలిపారు.

## ఆన్‌మ్యాప్డ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి. జిల్లా కలెక్టర్ ప్రియాంక.




నారాయణపేట ఆగస్టు 3:ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు నేరుగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో చేరుతారని, ఆన్‌మ్యాప్డ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ అంశా లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐ ఆర్ పురోగతిపై జిల్లా కలెక్ట ర్ సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు భారత ఎన్నికల సంఘం గడువు పొడిగించడంతో అదనపు సమయం లభించిందని, ఆ సమయాన్ని పూర్తిగా వినియోగించుకుని మిగిలిన పనులను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులపై బీఎల్‌వోలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, పెండింగ్ అంశాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఏఎస్‌డీ, డీఎస్ఈ జాబితాలను మరోసారి పరిశీలించి, మిగిలిన 1,000 నుంచి 2,000 కేసులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.పాత, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలకు బదులుగా కొత్త భవనాలు అందుబాటులో ఉంటే వెంటనే సమాచారం అందించాలని కోరారు. పాఠశాల పేరు లేదా భవనం మారినట్లయితే సంబంధిత ప్రతిపాదనలు పంపాలని సూచించారు. 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు లేదా జనాభా మార్పులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను కూడా రేషనలైజేషన్ కోసం ప్రతిపాదించాలని తెలిపారు.అన్ని ఎన్రోల్మెంట్ ఫారాలు పంపిణీ అయ్యాయా లేదా మరోసారి పరిశీలించాలని, రాజకీయ పార్టీల వద్ద ఏవైనా పెండింగ్ అభ్యంతరాలు లేదా లోపాలు ఉంటే ఫోన్ ద్వారా రీ-వెరిఫికేషన్ నిర్వహించాలని కోరారు. పొరపాట్లు గుర్తించిన వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు.గత ఎన్నికల పోలింగ్ శాతంతో పోలిస్తే ఈసారి ఎన్రోల్మెంట్ ఫారాలు అధికంగా వచ్చాయని, ప్రస్తుతం పెద్దగా సమస్యలు లేవని తెలిపారు. మిగిలిన పెండింగ్ పనులను రెండు రోజుల్లో పూర్తి చేసి, రేషన లైజేషన్ ప్రతిపాదనలను సిద్ధం చేయడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.అంతకుముందు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ, మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు చెందిన 1,657 ఓటర్ల పత్రాల పరిశీలన పూర్తయితే జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తవుతుం దని తెలిపారు. అలాగే రెండు నియోజకవర్గాల్లో ప్రతిపాదిత అదనపు పోలింగ్ కేంద్రాలు, వాటి లొకేషన్లు, ఆన్‌మ్యాప్డ్ కేసుల వివరాలను సమావేశంలో వివరించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి జయసుధ, రాజకీయ పార్టీల ప్రతినిధులు కెంచి శ్రీను, మహమ్మద్ సలీమ్, రాఘవ చౌదరి, రాములు, కెంచి నారాయణతో పాటు ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ బిజెపి నేత లింగారెడ్డి జన్మదిన వేడుకలు



నారాయణపేట ఆగస్టు 3:జనసంఘ్ నేత ప్రస్తుత సీనియర్ బిజెపి నాయకులు ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ వైఎస్ చైర్మెన్ జి.లింగారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఉట్కూర్ లోని తన నివాసంలో అభిమానులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లిన తోటి బిజెపి నాయకులు రాష్ట్ర బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,శేషప్ప,రమేష్ లింగిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్‌లో సెల్‌ఫోన్లు చోరీ చేసిన వ్యక్తి పట్టివేత



కళ్యాణదుర్గం గోవిందు ఆగస్టు 3కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం ఐదు సెల్‌ఫోన్లు చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుత్తికి చెందిన ఉమేష్ అనే వ్యక్తి ప్రయాణికుల సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి నిందితుడిని పట్టుకుని, అతని వద్ద నుంచి ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడిని కస్టడీలోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కాసిం గారి 12 జిమ్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు జిల్లా కృష్ణాజిల్లా మూడు జిల్లాలు. బాడీ బిల్డింగ్ పోటీలు..



భీమవరం ఆగస్టు 3 భీమవరం లో బివి రాజు వీరమ్మ పార్క్ లో కాసిం వారి టీం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు విచ్చేసిన భీమవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నందమూరి యువసేన జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామకృష్ణ చౌదరి మరియు చౌదరి ఫ్రెండ్ యూత్ సర్కిల్ సభ్యులు.

# ఎమ్మెల్యే అంజిబాబు ను కలిసిన అడిషనల్ ఎస్పీ విశ్వనాథం.



భీమవరం ఆగస్టు 3 పతినిధి.భీమవరం ; శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు ఎనలేనివని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. నూతన అడిషనల్ ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన డి విశ్వనాథం సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితోపాటు ఏఅర్ డీఎస్పీ ఎం సత్యనారాయణ రావు, ఎఆర్ ఆర్ఐ వరప్రసాద్ లు ఉన్నారు.

## కూటమిపాలనతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు ఇంటింటికి కార్యక్రమంలో తెదేపా నాయకులు



తుగ్గలి ఆగస్టు 03.తుగ్గలి మండలం మామిళ్ళ కుంట గ్రామంలో “ఇంటింటికి కూటమి సంక్షేమ పథకాలు” కార్యక్రమం సోమవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,ట్రైబల్ అడ్వైజర్ వెంకటపతి, తెదేపా మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట రామ చౌదరి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు డీలర్ తిమ్మప్ప, ఎడవలి తిమ్మప్ప, బూత్ కన్వీనర్ ఎల్లప్ప నాయకులు తో కలిసి ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి వస్తుందో, దరఖాస్తు ప్రక్రియ ఏమిటో క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియజేశారు. అదే సమయంలో లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తామని నాయకులు స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంఘాల కృష్ణ, కొమ్మ వెంకటేష్, జానకిరామ్ రెడ్డి, వల్లే వెంకటేష్, బెస్తకృష్ణయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం నూతన పట్టాదార్ పాస్ బుక్ పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# తుగ్గలిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - అవగాహన కార్యక్రమం



తుగ్గలి ఆగస్టు 03. ుగ్గలి గ్రామంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్లు అంబిక, శకుంతల హాజరై తల్లులకు పలు సూచనలు చేశారు.శిశువు పుట్టిన వెంటనే నుంచి 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు అమృతంతో సమానమని వారు తెలిపారు. తల్లిపాల వల్ల శిశువుకు సంపూర్ణ పోషణ అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. 6 నెలలు పూర్తయిన తర్వాత తప్పనిసరిగా అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని సూచించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు తల్లిపాల ప్రాముఖ్యత, సరైన పద్ధతుల గురించి పోస్టర్ల ద్వారా వివరించారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## జొన్నగిరి గోల్డ్ మైన్స్‌కు విద్యాశాఖ వినతి: పాఠశాలలకు మౌలిక వసతులు, వాలంటీర్ల నియామకం కోరిక

తుగ్గలి, ఆగస్టు0 3( జొన్నగిరి--పగిడిరాయి మధ్య ఉన్న జొన్నగిరి గోల్డ్ మైన్స్ తమ సామాజిక బాధ్యతలో భాగంగా చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని మండల విద్యాశాఖ అధికారులు కోరారు.మండల విద్యాశాఖ అధికారి రామ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తుగ్గలి, పగిడిరాయి గ్రామాల్లోని పాఠశాలల సమస్యలను గోల్డ్ మైన్స్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్ వంటి ప్రాథమిక వసతులు లేమి ఉందని, అదే సమయంలో విద్యా వాలంటీర్లను నియమిస్తే విద్యార్థులకు అదనపు బోధన సహాయం అందుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఇదే తరహాలో పగిడిరాయిలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలకు కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని, గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కోసం వాలంటీర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పగిడిరాయి టీడీపీ నాయకుడు ఈశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బృందం గోల్డ్ మైన్స్ జనరల్ మేనేజర్ బాలాజీ, పీఆర్వో రాజేష్‌లను కలిసి వినతిపత్రం అందజేసింది.వినతిపై స్పందించిన జీఎం బాలాజీ మాట్లాడుతూ, “విద్యాభివృద్ధి మా ప్రాధాన్యత. ప్రతిపాదనను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలలకు మా వంతు సహాయం అందిస్తాం” అని హామీ ఇచ్చారు.మైన్స్ చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందితే డ్రాపౌట్లు తగ్గి, ఫలితాలు మెరుగుపడతాయని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆగస్టు 4న యర్రగుడిలో ఈశ్వరరెడ్డి 47వ వర్ధంతి

ఘనంగా సభ, ప్రదర్శనకు పిలుపు.




తుగ్గలి, ఆగస్టు03)నిస్వార్థ ప్రజాసేవకుడు, మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు యర్రగుడి ఈశ్వరరెడ్డి 47వ వర్ధంతిని ఆగస్టు 4న యర్రగుడి గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సీపీఎం సీనియర్ నాయకులు తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఆయన స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు.పేదలు, భూమిలేని నిరుపేదలు, సుగాలి కుటుంబాల హక్కుల కోసం ఈశ్వరరెడ్డి జీవితమంతా పోరాడారని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి, సాగునీరు, విద్య, మౌలిక వసతుల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ముఖ్యంగా యర్రగుడి చుట్టుపక్కల అటవీ భూములను డి-ఫారెస్టు చేయించి దాదాపు 1200 ఎకరాలను నిరుపేదలకు పంచిపెట్టడంలో ఆయన కీలకంగా వ్యవహరించారని అన్నారు.1967 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కె.బి. నరసప్పపై సుమారు 5 వేల ఓట్ల తేడాతో గెలిచి 1972 వరకు ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు.వర్ధంతి సభకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి. రాంభూపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆనంద్ బాబు, ఈశ్వరరెడ్డి మనవడు కె. జగదీశ్వరెడ్డి, పత్తికొండ ప్రాంత సీపీఎం, సీపీఐ నాయకులు హాజరుకానున్నారు.ఈశ్వరరెడ్డి అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తనయుడు యర్రగుడి భాస్కరెడ్డి, సీపీఎం నాయకులు కోరారు.

## గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం మరియు భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు




గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 3అభివృద్ధి మరియు రోడ్ల నిర్మాణం?గతంలో అధ్వానంగా ఉన్న రోడ్లను మెరుగుపరుస్తూ, కేవలం రెండు సంవత్సరాలలో 255 కిలోమీటర్ల రోడ్లు వేయడం జరిగింది.స్వతంత్రం వచ్చినప్పటికీ సరైన రోడ్లు లేని గ్రామాలకు సైతం ఇంటర్ కనెక్టివిటీతో కొత్త రోడ్లు వేయించాం.నియోజకవర్గంలో 28 కిలోమీటర్ల డ్రైనే నిర్మాణాలు చేపట్టడం జరిగింది. సంక్షేమం - నైతిక పాలనమన నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం మరియు పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలను దాదాపు 1,20,000 మంది అందుకుంటున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సంక్షేమం మరియు అభివృద్ధి సాధిస్తున్న నియోజకవర్గాల్లో గోపాలపురం ముందుంది.వైద్యం కోసం ఆరోగ్య శ్రీ సరిపోని సందర్భాల్లో, నియోజకవర్గ ప్రత్యేక నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా అదనంగా రూ. 13 కోట్లకు పైగా సహాయం అందించడం జరిగింది. ఇందులో ఎమర్జెన్సీ ఆపరేషన్ల కోసం రూ. 4 కోట్లు తక్షణమే మంజూరు చేయబడ్డాయి. పార్టీలకు అతీతంగా కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచాం.కొత్త ప్రాజెక్టు మరియు సదుపాయాలుపట్టణ ప్రాంతాలకే పరిమితమైన అన్న క్యాంటీన్‌ను మన గోపాలపురానికి తీసుకువచ్చాం సీఎస్సార్ ( సి ఎస్ ఆర్ ) ఫండ్స్ ద్వారా దేవరపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, గోపాలపురంలో బస్ కాంప్లెక్స్ మరియు చెరువుల సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఇప్పటివరకు అభివృద్ధికి రూ. 255 కోట్లు, సంక్షేమానికి రూ. 642 కోట్లు (మొత్తం రూ. 897 కోట్లు) కేటాయించి ముందుకు వెళ్తున్నాం. భవిష్యత్తు ఉపాధి అవకాశాలు (కోకో సిటీ)గోపాలపురాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కోకో సిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మరియు పవన్ కళ్యాణ్ సహకారంతో 250 ఎకరాల్లో భారీ పరిశ్రమలు, చాక్లెట్ తయారీ యూనిట్లు రాబోతున్నాయి.?దీని ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 5,000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి.?గోపాలపురం నియోజకవర్గం అభివృద్ధి మన అందరి బాధ్యత.రాజకీయ విమర్శలను పక్కనపెట్టి, పార్టీలకతీతంగా మనమందరం సైనికులా పనిచేస్తూ గోపాలపురాన్ని పేదరికం లేని అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం!

## ద్వారకా తిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 3 ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ మేరీ ఏర్పాటు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం నందు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్ నాయక్, డాక్టర్ కే .రోహి సోహిల పాల్గొనటం జరిగింది తల్లిపాల ప్రాముఖ్యత గురించి డాక్టర్ రోహి సోహిల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హాస్పటల్లో మాత్రమే జననం జరగాలని బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తల్లి బిడ్డల మధ్య అనుబంధ బాంధవ్యాలు ఉంటాయని బిడ్డకు కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల అనంతరం అనుబంధ పోషకాహారం ఇస్తూ తల్లిపాలు కొనసాగించాలని సూచించారు .అనంతరం సిహెచ్ఓ టి శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ మహిళ గర్భంతో ఉన్నప్పటి నుండి తల్లి బిడ్డకు పాలు ఇవ్వడానికి సిద్ధపడాలని, బిడ్డకు తల్లిపాలు దేవుడిచ్చిన వరం అని, పాలిచ్చే తల్లి వ్యక్తిగత శుభ్రత పాటించాలని బిడ్డ కోరినప్పుడల్లా తల్లి పాలు ఇవ్వాలని, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ మేరీ, హెచ్ వి ఎస్.కె నవీన, పిహెచ్ఎన్ లక్ష్మి మరియు హాస్పటల్ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు కష్టం అంటే తన కష్టంగా భావించే నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 3 గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే గ ఒక వ్యక్తి కాదు మన నియోజకవర్గ ప్రజలకు దొరికిన ,మహా శక్తి నేను ఈ మాట ఎందుకు చెబుతున్నా అంటే ఈ రోజు ఉదయం నేను మా బావ నీ తీసుకొని నెల్లూరు లో ఉన్న నారాయణ హాస్పిటల్ కి ఒక సర్జరి కోసం వెళ్లఇక్కడ డాక్టరులు సర్జరి కి 5 రోజులు పడుతుంది ఇక్కడే ఉండాలి అని అన్నారు ఇక్కడ రూమ్ లేదు రూమ్ కావాలి అంటే రోజుకు 4000 కట్టాలి ఒక మధ్య తరగతి కుటుంబనికి చెందిన వ్యక్తి కట్టలేడు నాకు ఏం చేయాలో తెలియక గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వారికి వాట్సప్ మెసేజ్ పెట్టటం నేను మెసేజ్ పెట్టిన ఐదు నిమిషాల కు వెంటనే ఎమ్మెల్యే స్పదించి నెల్లూరు నగర మేయర్ శ్రీ రూప్ కుమార్ యాదవ్ కి కాల్ చేసి మా వాళ్ళు హాస్పిటల్ లో ఉన్నారు వాళ్ళకి ఏమి కావలిసిన జాగ్రత్తగా చూడమని చెప్పడం జరిగింది నెల్లూరు మేయర్ శ్రీ రూప్ కుమార్ యాదవ్ స్వయంగా హాస్పిటల్ వచ్చి మమ్మల్ని కలసి మాకు రూమ్ ఇప్పించడం జరిగింది ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నాకు ఫోన్ చేసి మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకోమని నాకు చెప్పడం జరిగింది మీకు ఏమి అవసరం ఉన్న నాకు కాల్ చెయ్యండి అని చెప్పి వెళ్ళినారు ఇలా నిరంతరం పేద ప్రజలకు అండగా ఉండడం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఒక్కరి కే సాధ్యం ప్రజలు కొనియాడుతున్నారు.

## వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను” అంటున్న ఉద్యోగి... “డైలీ లేబర్” అంటున్న ఈవో!

ఉరుకుంద దేవస్థానంలో ఉద్యోగి హోదాపై సందిగ్ధత -- రికార్డుల పరిశీలనకు భక్తుల డిమాండ్




కౌతాళం, ఆగస్టు౩తాళం మండలం ఉరుకుంద శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి దేవస్థానంలో ఒక ఉద్యోగి హోదా, నియామకం, హాజరు నమోదు విధానానికి సంబంధించిన అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగి స్వయంగా చెప్పిన హోదా, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) ఇచ్చిన వివరణ, హాజరు రికార్డుల్లో ఉన్న వివరాలు పరస్పరం భిన్నంగా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో ఈ వ్యవహారంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.స్థానికుల కథనం ప్రకారం, సంబంధిత ఉద్యోగిని ఆయన విధుల గురించి ప్రశ్నించగా “నేను వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను” అని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే ఇదే విషయమై దేవస్థానం ఈవోను ప్రశ్నించగా, “ఆ వ్యక్తిని డైలీ లేబర్ కింద తీసుకున్నాం” అని వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, డైలీ లేబర్‌గా పేర్కొన్న అదే వ్యక్తి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సంబంధిత ఉద్యోగి అసలు హోదా ఏమిటి? ఆయన ఏ విధానంలో నియమితులయ్యారు? హాజరు ఏ రిజిస్టర్‌లో నమోదు కావాలి? అనే అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.భక్తులు, స్థానికులు లేవనెత్తుతున్న ప్రశ్నలు కూడా ఇదే దిశగా ఉన్నాయి. డైలీ లేబర్‌గా విధులు నిర్వహించే వ్యక్తి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయడానికి నిబంధనలు అనుమతిస్తాయా? ఒకవేళ ఔట్సోర్సింగ్ ఉద్యోగి అయితే డైలీ లేబర్‌గా ఎందుకు పేర్కొన్నారు? “వర్క్ ఇన్‌స్పెక్టర్”గా పనిచేస్తున్నట్లు చెప్పడానికి అధికారిక నియామక ఉత్తర్వులు ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.అదేవిధంగా, సంబంధిత ఉద్యోగి నియామకానికి సంబంధించిన ప్రభుత్వ లేదా దేవాదాయ శాఖ అనుమతులు ఉన్నాయా? విధుల కేటాయింపు ఏ అధికారుల ఆమోదంతో జరిగింది? ఆయనకు చెల్లిస్తున్న వేతనం ఏ నిధుల నుంచి విడుదల అవుతోంది? హాజరు నమోదు శాఖ నిబంధనలకు అనుగుణంగానే జరుగుతోందా? అనే విషయాలను కూడా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.దేవస్థాన పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని పేర్కొంటున్న భక్తులు, ఉద్యోగుల నియామకాలు, హాజరు నమోదులు, వేతన చెల్లింపులకు సంబంధించిన అన్ని రికార్డులను దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు. విచారణలో నిబంధనల ఉల్లంఘనలు తేలితే సంబంధిత అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలకు ఆధారాలు లేకపోతే అధికారికంగా పూర్తి వివరణ ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ వ్యవహారంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారు? విచారణకు ఆదేశాలు జారీ చేస్తారా? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# మన ఖమ్మం కు మెడికవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ హైదరాబాద్ నుండి కన్సల్టెంట్ వాస్కులర్ ఎండోవాస్కులర్ సర్జన్ డా. జ్ఞానేంద్ర రెడ్డి ఎద్దుల రాక



ఖమ్మం ,: లోకల్ గైడ్ వైరా రోడ్ శ్రీ కూరపాటి చిల్డ్రన్ ఢ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు మరియు నెహ్రూ నగర్ హెచ్డిఎఫ్సి బ్యాంకు ఎదురుగా ఉన్న స్వాతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు మెడికవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ హైదరాబాద్ నుండి కన్సల్టెంట్ వాస్కులర్ ఢ ఎండోవాస్కులర్ సర్జన్ డా. జ్ఞానేంద్ర రెడ్డి ఎద్దుల ఆగస్టు 5వ తారీకు బుధవారం వస్తున్నారు కావున వెరికోస్ వెయిన్స్ షుగర్ వ్యాధిగ్రస్తుల కాళ్ళ పుండ్లు / గాన్ గ్రీన్ , బోధకాలు , ఆకస్మికముగా తగ్గిన రక్త ప్రసరణ , కెరోటిక్ వ్యాధి , వాస్కులర్ మాల్ ఫార్మేషన్స్ , ప్రమాదాలలో గాయపడిన రక్తనాళాలు , డీప్ వెయిన్ థ్రాంబోసిస్ , కిడ్నీ రోగులకు డయాలసిస్ ఎవి ఫిస్టులా , అయోటిక్ ఎన్యూరిజమ్ సంబంధించినవి చూడబడును అని ఒక పెట్టను తెలిపారు . మ. 2:00 గం॥ల నుండి మ. 3:30గం॥ వరకు శ్రీ కూరపాటి చిల్డ్రన్ ఢ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అలాగే మ. 3:30 గం॥ల నుండి సా. 5:00 గం॥ వరకు స్వాతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెరికోస్ వెయిన్స్ , డయాబెటిక్ ఫుట్ అల్సర్ వ్యాధుల చికిత్స కొరకు కన్సల్టేషన్ డాక్టర్ జ్ఞానేంద్ర రెడ్డి ఎద్దుల ను సంపాదించవలసిందిగా కోరారు .

# అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆధ్వర్యంలో మెగా జాబ్?మేళా




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 03: నిజామాబాదు నగరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో మెగా జాబ్? మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. అర్బన్?లోని యువతీయువకుల కోసం ఈనెల 9వ తేదీన అర్భూర్? రోడ్?లోని శ్రీరామ గార్డెన్స్?లో జాబ్?మేళా నిర్వహించనున్నారు. ఎస్సెస్సీ, ఇంటర్?, ఐటీఐ, పాలిటెక్నిక్?, డిప్లొమా, డిగ్రీ, హోటల్? మేనేజ్?మెంట్? ఎంబీఏ, బీటెక్?, ఫార్మసీ, పీజీ కోర్సుల్లో ఉత్తీర్ణత పొందిన యువతీయువకులు ఈ మెగా జాబ్? మేళాలో పాల్గొనవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

## రెండువేలకు పైగా ఉద్యోగాలు..

ఈ మెగా జాబ్?మేళాకు సుమారు 60కి పైగా ? కంపెనీలు రానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా కంపెనీల్లో సుమారు 2వేలకు పైగా ఉద్యోగవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఆసక్తిగల యువత 62811 59790 : 93921 87672 లలో సంప్రదించాలని సూచించారు. అప్లికేషన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూఆర్?కోడ్? స్కాన్? చేసి రిజిస్ట్రేషన్? చేసుకోవాలని పేర్కొన్నారు.

# నేపాల్ ప్రతినిధుల తెలంగాణ అధ్యయన పర్యటన

## పట్టణాభివృద్ధి సంస్కరణలపై ప్రత్యేక శిక్షణ.. నేడు అవగాహన, రేపు జవహర్‌నగర్, అంబర్‌పేట్ కేంద్రాల సందర్శన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,ఆగస్టు 3: తెలంగాణలో అమలవుతున్న పట్టణాభివృద్ధి సంస్కరణలు, సుస్థిర నగర పాలన, ఆధునిక వ్యర్థాల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసేందుకు నేపాల్‌కు చెందిన మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రభుత్వ అధికారుల బృందం హైదరాబాద్‌కు వచ్చింది. భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) నిర్వహిస్తున్న 10 రోజుల అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 21 మంది సభ్యులతో కూడిన ఈ ప్రతినిధి బృందం ఆగస్టు 3, 4 తేదీల్లో తెలంగాణలో అధ్యయన పర్యటన చేపట్టింది. ఈ సందర్భంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐఎం)లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పట్టణ పరిపాలన విధానం, మున్సిపల్ సంస్కరణలు, సుస్థిర పట్టణాభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి నిర్వహణ, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పట్టణాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక ఆధారిత పాలన, ఉత్తమ పరిపాలనా విధానాలను ప్రతినిధులకు పరిచయం చేశారు. ఆగస్టు 4న ఈ బృందం జవహర్‌నగర్ సమీకృత మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం అంబర్‌పేట మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ), ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ లను సందర్శించి, తెలంగాణలో అమలవుతున్న ఆధునిక వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి వ్యవస్థలు, పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించనుంది. ఈ అధ్యయన పర్యటన ద్వారా భారత్—నేపాల్ మధ్య పట్టణ పరిపాలనలో పరస్పర సహకారం, స్థానిక సంస్థల సామర్థ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, ఉత్తమ విధానాల భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ఎన్ఐఆర్డీ నిర్వాహకులు తెలిపారు.

# మహిళా సాధికారత -- నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం..

--- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్టు:శ్రీరంగాపురం మండల కేంద్రంలో సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, ప్రభుత్వ విద్య బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రూ.10 లక్షలతో నిర్మించనున్న గ్రామ మహిళా సమాఖ్య భవనానికి, రూ.10 లక్షలతో నిర్మించనున్న మండల మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న గోదాం భవనానికి భూమిపూజ చేశారు.అలాగే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో రూ.14.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పీఎం శ్రీ ( పీ ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ) కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పాఠశాలలకు చేరుకున్న ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతో, చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య ప్రతి విద్యార్థికి అందుబాటులోకి రావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు కల్పిస్తూ డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానం నేటి విద్యార్థులకు



అత్యవసరమైందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలకు శాశ్వత భవనాల నిర్మాణం ద్వారా వారి సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని చెప్పారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెల్లిలేటి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరి రాజు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టమే సర్వోన్నతం.. అదే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు.....

ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారం ప్రజల నుంచి వస్తుంది. ఆ అధికారాన్ని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు, అధికారులు రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలో వినియోగించాల్సి ఉంటుంది. ఈ సూత్రాన్నే "రూల్ ఆఫ్ లా" అంటారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. అధికారం ఎంత ఉన్నతమైనదైనా, పదవి ఎంత గొప్పదైనా, చట్టం ముందు అందరూ సమానమే. ఇదే భారత రాజ్యాంగం చెప్పే ప్రధాన సందేశం.ఇటీవలి పరిణామాలు మరోసారి ఒక కీలక ప్రశ్నను మన ముందుంచాయి. ప్రభుత్వ యంత్రాంగం కోర్టు ఆదేశాలను ఎంతవరకు గౌరవిస్తోంది? న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు అమలు కాకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానం వెతికే అవసరం గతంలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు కనిపిస్తోంది.న్యాయస్థానం ఒక కేసులో ఇచ్చే తీర్పు కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వివాదానికి పరిష్కారం మాత్రమే కాదు. అది రాజ్యాంగం, చట్టం, న్యాయసూత్రాల ఆధారంగా ఇచ్చే నిర్ణయం. అందుకే కోర్టు ఉత్తర్వులను అమలు చేయడం ప్రతి ప్రభుత్వ సంస్థకు, ప్రతి అధికారికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత. వాటిని తమకు అనుకూలంగా అర్థం చేసుకోవడం, పట్టించుకోకపోవడం లేదా ఉద్దేశపూర్వకంగా విస్మరించడం న్యాయవ్యవస్థకే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకూ సవాలుగా మారుతుంది.ప్రభుత్వ అధికారులకు చట్టం అనేక అధికారాలు ఇచ్చింది. కానీ ఆ అధికారాలకు కూడా పరిమితులు ఉన్నాయి. ప్రజల ఆస్తులు, హక్కులు, స్వేచ్ఛల విషయంలో చట్టం చెప్పిన విధానాన్ని తప్పనిసరిగా అనుసరించాలి. నోటీసులు ఇవ్వడం, విచారణకు అవకాశం కల్పించడం, కోర్టు ఆదేశాలను గౌరవించడం వంటి అంశాలు పరిపాలనలో కేవలం విధివిధానాలు మాత్రమే కావు; అవి రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించిన విలువలు.ప్రజాస్వామ్యంలో "రూల్ ఆఫ్ లా"కు బదులుగా "రూల్ ఆఫ్ మెన్" చోటు చేసుకుంటే దాని పరిణామాలు తీవ్రమవుతాయి. చట్టం స్థానంలో వ్యక్తుల అభిప్రాయాలు, అధికార దర్పం, ఇష్టానుసార నిర్ణయాలు ఆధిపత్యం చెలాయిస్తే సంస్థలపై ప్రజల విశ్వాసం క్రమంగా దెబ్బతింటుంది. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం. రాజ్యాంగం వ్యక్తులను కాదు, వ్యవస్థలను బలపరుస్తుంది. వ్యక్తులు వస్తారు, వెళ్తారు; కానీ సంస్థలు శాశ్వతం.న్యాయవ్యవస్థకు ఉన్న అత్యంత పెద్ద బలం ప్రజల విశ్వాసం. ఆ విశ్వాసాన్ని కాపాడటానికి కోర్టులు తమ ఉత్తర్వుల అమలుపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కోర్టు ధిక్కరణ చట్టం కూడా ఇదే ఉద్దేశంతో రూపొందించబడింది. దీని లక్ష్యం వ్యక్తులను శిక్షించడం కాదు; న్యాయవ్యవస్థ గౌరవాన్ని, చట్టపాలనను పరిరక్షించడం. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు చర్యలు



తీసుకోకపోతే, భవిష్యత్తులో న్యాయవ్యవస్థ ప్రభావం తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది.క్షమాపణ అనే పదానికి కూడా ఒక నైతిక విలువ ఉంది. నిజమైన పశ్చాత్తాపంతో చేసిన క్షమాపణను సమాజం ఎప్పుడూ విలువ ఇస్తుంది. కానీ బాధ్యత నుంచి తప్పించుకోవడానికి, శిక్ష నుంచి బయటపడటానికి చివరి క్షణంలో చెప్పే క్షమాపణ న్యాయసూత్రాలకు అనుగుణంగా ఉండదు. ప్రజాస్వామ్యంలో బాధ్యత అనేది మాటల్లో కాదు, చేతల్లో కనిపించాలి.ఈ సందర్భంలో మరో అంశం కూడా గుర్తుంచుకోవాలి. ప్రభుత్వాధికారులు ప్రజల సేవకులు. వారు ప్రజలపై పాలకులు కాదు. వారి ప్రతి నిర్ణయం ప్రజా ప్రయోజనం, చట్టబద్ధత, పారదర్శకత అనే మూడు సూత్రాలపై ఆధారపడాలి. అధికారాన్ని వినయంతో వినియోగించినప్పుడే పరిపాలనకు గౌరవం పెరుగుతుంది. అధికార దర్పం చివరికి సంస్థల ప్రతిష్టను దెబ్బతీస్తుంది.నేటి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తింపు పొందింది. ఈ గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమతుల్యత తప్పనిసరి. శాసనసభలు చట్టాలు చేయాలి, కార్యనిర్వాహక వ్యవస్థ వాటిని అమలు చేయాలి, న్యాయవ్యవస్థ వాటి రాజ్యాంగబద్ధతను పర్యవేక్షించాలి. ఈ మూడు వ్యవస్థల్లో ఏదైనా ఒకటి తన పరిమితులు దాటితే ప్రజాస్వామ్య సమతుల్యత దెబ్బతింటుంది.చరిత్ర చెబుతున్న గొప్ప పాఠం ఒక్కటే---అధికారం శాశ్వతం కాదు, పదవులు శాశ్వతం కాదు, వ్యక్తులు కూడా శాశ్వతం కాదు. కానీ రాజ్యాంగం, చట్టం, న్యాయవ్యవస్థలు శాశ్వత విలువలు. వాటి గౌరవాన్ని కాపాడిన దేశాలే అభివృద్ధి చెందాయి. వాటిని నిర్లక్ష్యం చేసిన వ్యవస్థలు కాలగర్భంలో కలిసిపోయాయి.అందుకే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ప్రతి అధికారి, ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి పౌరుడు ఒక విషయాన్ని ఎప్పటికీ మరవకూడదు--- చట్టం కంటే ఎవరూ గొప్పవారు కాదు. "రూల్ ఆఫ్ లా" బలపడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. చట్టం గెలిస్తేనే ప్రజల విశ్వాసం గెలుస్తుంది; ప్రజల విశ్వాసం గెలిస్తేనే దేశం నిజమైన అర్థంలో ప్రజాస్వామ్యంగా నిలుస్తుంది.

-డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా హుసైనీ
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
సెల్: 9849073143

# సైబర్ పెట్టుబడి మోసాలపై ప్రజలకు అవగాహన

## ఆగస్టు 5న సిద్దిపేటలో సైబర్ జాగృతి దివస్ కార్యక్రమం



సిద్దిపేట, ఆగస్టు 3( లోకల్ గైడ్): తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదేశాల మేరకు జాతీయ సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ వైపు" పేరుతో రాష్ట్రవ్యాప్త సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ప్రారంభించనుంది. ఈ కార్యక్రమం ఆగస్టు 5న ఉదయం 10 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభమవుతుంది.ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్న స్టాక్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు. ప్రారంభ రోజు బహిరంగ ర్యాలీలు, అవగాహన సమావేశాలు, విద్యార్థులకు సైబర్ భద్రతపై క్విజ్ పోటీలు, సైబర్ సేఫ్ పోస్టర్ ఆవిష్కరణ, "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రతిజ్ఞ, అలాగే 1930 హెల్ప్‌లైన్ ప్రచార చిత్రాల ప్రదర్శన నిర్వహించనున్నారు.ఈ అవగాహన కార్యక్రమాలు ఆగస్టు నెలంతా కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో కొనసాగనున్నాయి. పాఠశాలలు, కళాశాలలు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, సాధారణ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.సైబర్ భద్రతపై పాటలు, లఘు చిత్రాలు, వీడియోలు, పోస్టర్లు, పెయింటింగ్స్, వ్యాసాలు రూపొందించి ఆగస్టు 30 ఉదయం 6 గంటలలోపు పంపించాలని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ప్రజలను కోరింది. తెలంగాణను సైబర్ అవగాహన, సైబర్ భద్రతలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ పిలుపునిచ్చారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి -- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించిన 102 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖకు 33, ఇతర శాఖలకు 69 వినతులు వచ్చాయన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీల్యాడ్స్ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట, ఆగస్టు 3(లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఐఏఎస్ పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీల్యాడ్స్) పనుల పురోగతిపై సంబంధిత కార్యనిర్వాహక సంస్థల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 16వ, 17వ లోక్‌సభల, రాజ్యసభ సంబంధించిన పెండింగ్ ఎంపీల్యాడ్స్ పనులను ప్రాధాన్యతతో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే 18వ లోక్‌సభ కింద మంజూరైన అభివృద్ధి పనులను ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ పని పూర్తి అయిన వెంటనే ఎంపీల్యాడ్స్ పోర్టల్‌లో అవసరమైన వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి (సీపీఓ)కు కలెక్టర్ ఆదేశించారు. ఎంపీల్యాడ్స్ మొబైల్ యాప్‌ను సంబంధిత అధికారులు, అమలు సంస్థలు తప్పనిసరిగా వినియోగించాలని, అన్ని ఆస్తులకు జియో-ట్యాగ్ చేసిన ఫోటోలను అప్‌లోడ్ చేసి అవసరమైతే పాత వివరాలను నవీకరించాలని సూచించారు.జిల్లాలో ఎంపీల్యాడ్స్ పనుల సమయానికి పూర్తయ్యేలా అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని, పనుల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీపీఓ పి. దశరథ్, జడ్పీ సీఈఓ రమేష్, డీపీఓ రవీందర్, మిషన్ భగీరథ ఈఈ, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు సాగు మార్గదర్శక పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, కూరగాయల పంటలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ వివిధ జిల్లాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన సూచనలు, సలహాలు, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, సాగు విధానాలు, నీటి వినియోగ సామర్థ్యం, పంటల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పొందుపరుస్తూ ఒక ప్రత్యేక సాగు మార్గదర్శక పుస్తకాన్ని రూపొందించి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర నిపుణుల కమిటీ రూపొందించిన ఈ మార్గదర్శక పుస్తకం రైతులకు శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించి, మెరుగైన దిగుబడులు సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈ మార్గదర్శకాలను రైతులకు విస్తృతంగా చేరవేసి, అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని ఆదేశించారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు. కలెక్టర్ కే. హైమావతి

## ప్రజావాణిలో 118 వినతులు స్వీకరణ



సిద్దిపేట, ఆగస్టు 3(లోకల్ గైడ్): ముఖ్యమంత్రి ప్రజావాణి దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన 118 వినతులను ఆమె స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణిలో జిల్లాకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత శాఖలు తక్షణమే పరిశీలించి పరిష్కరించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని సూచించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచిన శాఖలపై జరిమానా విధిస్తామని హెచ్చరించారు. జిల్లా స్థాయిలో స్వీకరించిన ప్రజావాణి వినతులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బ్రహ్మకుమారీస్ రూపొందించిన 'నషా ముక్త భారత్ అభియాన్' పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్డీఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి..

## నాణ్యమైన భోజనం అందించాలి: కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, ఆగస్టు 3(లోకల్ గైడ్): గురుకుల విద్యాసంస్థల్లో కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి శివారులోని తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అన్నం, ఆలుగడ్డ--టమాట కూర, పప్పు, రసం, పెరుగు నాణ్యతను పరిశీలించిన ఆమె పప్పు పలుచగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని వంట సిబ్బందిని హెచ్చరించారు.కామన్ డైట్ మెనూలో భాగంగా విద్యార్థులకు గుడ్డు ఎందుకు అందించలేదని ప్రశ్నించగా, సాయంత్రం భోజనంలో ఇస్తామని ప్రిన్సిపాల్ వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సాయంత్రం భోజనంలో గుడ్డు, బెల్లం తప్పనిసరిగా అందించాలని, కామన్ డైట్ మెనూను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు ఆధారంగా ఫుడ్ కమిటీ సమక్షంలో సరుకులు వినియోగిస్తూ, ప్రతి వంటకం నాణ్యతతో ఉండేలా చూడాలని సూచించారు.అనంతరం స్టోర్‌రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, బియ్యం, ఇతర వంట సామగ్రిని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న కూరగాయలతో పాటు పచ్చి కూరగాయలు కూడా తాజాగా అందించాలని సూచించారు. వంటగది పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\